
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



నందన్ ఎలక్ట్రానిక్స్
సెల్ నెం. 9949010118
డీలర్స్ ఇన్ : సెక్యూరిటీ సిస్టం, సీసీ కామెరాస్, బయోమెట్రిక్ అండ్ ఫైర్ సేఫ్టీ


Opp. Water Tank, Durga Nagar Junction, Mailrdevpally, Hyderabad-05



| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 168 | ది. 6-9-2025 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 168 | Date : 6-9-2025 | Saturday | Pages : 8 | Rs.1/- |


## రాష్ట్రంలో పెట్టుబడుల సాధనకు సహకారం అందించండి

### ప్రధాని నరేంద్ర మోడీతో మంత్రి లోకేష్ మర్యాద పూర్వక భేటీ



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** ప్రధాని నరేంద్ర మోడీతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు సహకారం అందించాలని కోరారు. ఏపీలో సెమీ కండక్టర్ యూనిట్ మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు, రాష్ట్రంలో ఐటి, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల స్థాపనకు చేయూత అందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యాప్రమాణాల మెరుగుదలకు రాష్ట్ర విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేస్తున్నాం, ఉన్నతవిద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు మీ సహకారం, మార్గదర్శనం కావాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 15నెలలుగా మీ సహకారంతో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నాం, మీ నేతృత్వంలో వికసిత్ భారత్ - 2047లో భాగస్వాములం అవుతామని అన్నారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశంలోని కోట్లాది పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించిన ప్రధాని మోదీజీకి మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందిస్తున్న ప్రధానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు చెప్పారు. రాష్ట్రంలో గత కొంతకాలంగా నెలకొన్న వివిధ పరిణామాలను మంత్రి లోకేష్ వివరించారు. ప్రధాని మోడీ స్పందిస్తూ... రాష్ట్రాభివృద్ధికి అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు. యోగాంధ్ర నిర్వహణపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్ ను ఈ సందర్భంగా ప్రధానికి లోకేష్ బహుకరించారు.

## ఈజ్ ఆఫ్ జస్టిస్ వ్యవస్థతోనే సత్వర న్యాయం

- మీడియేషన్, ఆర్బిట్రేషన్ ప్రక్రియలతో వివాదాలకు పరిష్కారం
- విశాఖలో ఏడీఆర్ సెంటర్ ఏర్పాటుకు సిద్ధం
- ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్సుకు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు






**విశాఖ,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** ఈజ్ ఆఫ్ జస్టిస్ వ్యవస్థతోనే సత్వర న్యాయం అందుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈ వ్యవస్థలో మీడియేషన్, ఆర్బిట్రేషన్ ప్రక్రియలే ముఖ్య భూమిక పోషిస్తాయని అన్నారు. శుక్రవారం విశాఖలో జరిగిన ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్సుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ ద్వారా న్యాయం అందరికీ అందుబాటులోకి రావటంతో పాటు వేగంగా సమర్థవంతంగా చేరుతుందన్నారు. మీడియేషన్ అంశం భారత్ కు కొత్తకాదని తరాలుగా మనకు అందుబాటులో ఉందని తెలిపారు. పురాణాల్లో శ్రీకృష్ణుడు ఓ సమర్థవంతమైన మీడియేటర్ గా వ్యవహరించారని ముఖ్యమంత్రి అన్నారు. గతంలో మన పూర్వీకులు, గ్రామపెద్దలు సమర్థంగా మీడియేషన్ ప్రక్రియను నిర్వహించేవారని తెలిపారు. ముఖ్యమంత్రి ఇంకా మాట్లాడుతూ.. " విశాఖపట్నంలో జ్యుడీషియల్, మధ్యవర్తిత్వ రంగాలపై చారిత్రాత్మక కాన్ఫరెన్స్ నిర్వహించటం సంతోషదాయకం. ప్రజాస్వామ్యంలో భారతీయ న్యాయవ్యవస్థ ఓ మూల స్తంభం. రాజ్యాంగపరమైన హక్కుల్ని, చట్టాన్ని కాపాడే అత్యంత కీలకమైన వ్యవస్థ. నిబద్ధతకు, నిష్పాక్షికతకు, పారదర్శకతకు పెట్టింది పేరు. కొన్ని సమయాల్లో కాస్త ఆలస్యమైనా న్యాయం దక్కుతుందనే నమ్మకం ప్రతీ పౌరుడికీ ఉంది. భారత్ అత్యంత వేగంగా సంస్కరణల్ని అమలు చేస్తోంది. గత ఏడాదిగా ఏపీలో వంద బిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తున్నాయి. ప్రతిష్టాత్మక సంస్థలు తమ కార్యకలాపాలు ఏర్పాటు చేస్తున్నాయి. కంపెనీలు, వ్యవస్థలు వస్తున్న నేపథ్యంలో వివాదాల పరిష్కారానికి మీడియేషన్ లాంటి ప్రత్యామ్నాయ న్యాయ వ్యవస్థలు అందుబాటులోకి రావాలి. ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ సిస్టం రావాలి. సులభంగా ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు టెక్నాలజీని కూడా అందిపుచ్చుకోవాలి." అని అన్నారు.

**విశాఖలో ఏడీఆర్ ఎకో సిస్టం ఏర్పాటుకు సిద్ధం..** విశాఖలో ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ ఎకో సిస్టం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. పెరిగిపోతున్న వివాదాలు, కేసుల పరిష్కారానికి కొత్తగా కోర్టులు ఏర్పాటు చేయటంతో పాటు మీడియేషన్, ఆర్బిట్రేషన్ కు కొత్త వ్యవస్థలు రావాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికీ చాలా మంది పౌరులు కేసులు దాఖలు చేసి కోర్టులకు వెళ్లటం అవమానంగా భావిస్తారని దీన్ని మీడియేషన్ ప్రక్రియ చక్కని పరిష్కారమని అన్నారు. దేశం అమలు చేస్తున్న సంస్కరణలు, కొత్త వ్యవస్థలు అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో వివాదాలు తగ్గించుకోవటమే ఆర్థిక వ్యవస్థకు కీలకం అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. దానికి అనుగుణంగా వివాదాల పరిష్కారానికి ప్రత్యామ్నాయ వ్యవస్థలను రూపొందించుకోవాల్సి ఉందన్నారు. ఈజ్ ఆఫ్ జస్టిస్ ప్రక్రియలో భాగంగా వర్చువల్ హియరింగ్స్, ఈ-ఫైలింగ్, మొబైల్ అప్‌డేట్స్ లాంటి సాంకేతికతను అమలు చేయాల్సి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ పీఎస్ నరసింహ, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ఇతర న్యాయమూర్తులు, న్యాయ నిపుణులు హాజరయ్యారు.

## ముఖ్యమంత్రి ని కలిసిన గుత్తా అమిత్ రెడ్డి



**హైదరాబాద్,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** తెలంగాణ డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ లోని నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి శాలువతో సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. ప్రతీ నెలా రూ 10.00 కోట్ల నష్టాలలో ఉన్న విజయ డైరీని సంవత్సర కాలంలోనే నిర్వహణా లాభాల్లోకి తీసుకొని వచ్చిన ఆ సంస్థ ఛైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ని ముఖ్యమంత్రి అభినందించారు. మరింత పట్టుదలతో పని చేసి లాభాలను సంస్థ ద్వారా పాడి రైతుల సంక్షేమానికి ఖర్చు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, గుత్తా అమిత్ రెడ్డి కి సూచించారు. మరో సంవత్సరం కాలంలో విజయ తెలంగాణ డైరీ అమ్మకాలను పెంచి, సమాఖ్యను పూర్తి లాభల్లోకి తీసుకుని వస్తానని, అందుకు పక్క ప్రణాళికతో పని చేస్తున్నామని గుత్తా అమిత్ రెడ్డి ముఖ్యమంత్రికి హామీనిచ్చారు.

## రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న నక్క స్నేహలత యాదవ్





**న్యూఢిల్లీ,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** జనగాం జిల్లా, పాలకుర్తి మండలం, ముత్తారం గ్రామం వాస్తవ్యురాలు నక్క స్నేహలత యాదవ్ కు ఉత్తమ బోధనలో భారత రాష్ట్రపతి చే జాతీయ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. వీరు నిరుద్యోగులకి ఉపాధి కల్పించే సంస్థ నేషనల్ అకాడమీ అఫ్ కన్స్ట్రక్షన్స్, కొండాపూర్, హైటెక్ సిటీ సంస్థ నందు సీనియర్ ఇన్స్ట్రక్టర్ గా 2007 నుండి విధులు నిర్వహిస్తూ, ఉద్యోగ రిత్యా మన ఉమ్మడి వరంగల్ జిల్లాలో, కరీంనగర్ మరియు జగిత్యాల వంటి పట్టణాలలో ఎందరో నిరుద్యోగులకి, సర్టిఫికెట్ కోర్స్ అండ్ ప్లేస్మెంట్ వంటి వృత్తి విద్యా కోర్సులని అందిస్తూ, వారికి ఉత్తమ బోధన చేస్తున్నారు. ఈ సంవత్సరం "నేషనల్ టీచర్స్ అవార్డు 2025" మినిస్ట్రీ అఫ్ స్కిల్ డెవలప్మెంట్ & ఎంటర్ప్యనర్షిప్ గవర్నమెంట్ అఫ్ ఇండియా ద్వారా తెలంగాణ నుండి వీరి సంస్థ తరుపున అవార్డును న్యూ ఢిల్లీ లో జరిగే అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో మన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న నక్క స్నేహలత యాదవ్ నీ ప్రధానమంత్రి, దేశ ప్రముఖులు అభినందించారు.

## సీఎం చంద్రబాబుకు కొత్త హెలికాప్టర్



**అమరావతి,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** సీఎం చంద్రబాబు భద్రత దృష్ట్యా కొత్త హెలికాప్టర్‌ను వినియోగిస్తున్నారు. రెండు వారాలుగా ఇందులోనే జిల్లాల పర్యటనలకు వెళు తున్నారు. ఇటీవలి వరకు వాడిన బెల్ తయారీ ఛాపర్ పాతది కావడంతో అధునాతన ఫీచర్లతో కూడిన ఎయిర్‌బస్ హెచ్-160 మోడల్ హెలికాప్టర్‌కు మారారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ ప్రయాణాలకు అనువుగా ఉంటుందని నిపుణులు దీన్ని ఎంపిక చేశారు. పాత ఛాపర్ ఎక్కువ దూరం ప్రయాణానికి పనికొచ్చేది కాదు. సీఎం ఏదైనా జిల్లాకు వెళ్లాలంటే ఉండవల్లి నివాసంలోని హెలిప్యాడ్ నుంచి ఛాపర్‌లో గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని, అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో వెళ్లాల్సిన ప్రాంతానికి సమీపంలోని ఎయిర్‌పోర్టుకు వెళ్లేవారు. అక్కడి నుంచి మళ్లీ రోడ్డు మార్గంలో కార్యక్రమ వేదిక వద్దకు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు ముఖ్యమంత్రి నివాసం నుంచే హెలికాప్టర్‌లో జిల్లాల పర్యటనలకు వెళ్తున్నారు. దీనివల్ల చాలా సమయం ఆదాకానుంది. కొత్త ఛాపర్‌లో పైలట్లు కాకుండా ఆరుగురు ప్రయాణించే వీలుంది. రక్షణపరంగానూ ఎక్కువ సదుపాయాలున్నాయి.

## ప్రభుత్వానికి కృతజ్ఞతలు

### -తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి



**హైదరాబాద్,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి చట్టం %-% 2025 అమలులోకి తీసుకురావడంతో పాటు గ్రామీణ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగంగా జీపీవోలకు నియామక పత్రాలను అందించడం వలన గ్రామీణ రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుంది. రాష్ట్రంలో ఆనవాళ్ళు కోల్పోయిన రెవెన్యూ శాఖను పునర్నిర్మాణం చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ బట్టి విక్రమార్క గారికి, గౌరవ రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారికి తెలంగాణ ఉద్యోగుల జేఏసీ తరుపున, డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ తరుపున, తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్ తరుపున, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ తరుపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. అలాగే సీఎం రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో దేశంలో ఎక్కడా కూడా లేని సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులను సృష్టించడం, రెవెన్యూ ఉద్యోగుల పదోన్నతులు కల్పించడం, ప్రభుత్వానికి రెవెన్యూ ఉద్యోగులందరం రుణపడి ఉంటాము. అలాగే సర్వేయర్ పోస్టులను భర్తీ చేయడంతో పాటు లైసెన్సుడ్ సర్వేయర్ లను నియమించేందుకు ప్రభుత్వం హామీ ఇవ్వడం వలన గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు ప్రజలకు, రైతులకు మెరుగైన సేవలు నిర్ణిత కాలంలో అందుతాయి. అలాగే రెవెన్యూ ఉద్యోగులకు అండగా ఉంటానని సీఎం గారు చెప్పడంతో జీపీవోలతో పాటు రెవెన్యూ శాఖ ఉద్యోగులందరూ రెట్టించిన ఉత్సాహంతో ప్రజలకు సేవ చేస్తారు. జీపీవోల నియామక సభలో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి, , డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.రామకృష్ణ, టీజీటీఏ అధ్యక్ష కార్యదర్శులు రాములు, పాక రమేష్ , టీజీఆర్ఎస్ఏ అధ్యక్ష కార్యదర్శులు బాణాల రామ్ రెడ్డి, బిక్షం, టీజీటీఏ మహిళా విభాగం అధ్యక్షురాలు రాధ, టీజీటీఏ రాష్ట్ర నాయకులు పూల్ సింగ్, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర కోశాధికారి మల్లేష్, సీసీఎల్ఏ నాయకులు రాంబాబు, చైతన్య, సుజాత చౌహాన్ తదితరులు సీఎం రేవంత్ రెడ్డి గారిని కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## మదనపల్లి, బద్వేలు, మార్కాపురం జిల్లాల ఏర్పాటుకు చర్యలు తీసుకోండి

- ఆ జిల్లాలకు మహనీయుల పేర్లు పెట్టండి
- చంద్రబాబు ఎన్నికల హామీని గుర్తు చేస్తూ లేఖ రాసిన బిసివై పార్టీ అధినేత రామచంద్రయాదవ్




**విజయవాడ,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని గుర్తు చేస్తూ ఆయనకు లేఖ రాశారు బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్. అధికారంలోకి వచ్చి 15 నెలలు కావస్తున్నా ఇచ్చిన హామీని ఇంకా నెరవేర్చలేదని ఆ లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటుపై అనేక విజ్ఞప్తులు వస్తున్న సందర్భంగా రామచంద్రయాదవ్... చంద్రబాబుకు లేఖ రాయడం ఆసక్తికరంగా మారింది. ఎన్నికల సమయంలో మదనపల్లి జిల్లాను ఏర్పాటు చేస్తానని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని, ఇంకా ఆ హామీని నెరవేర్చలేదని రామచంద్రయాదవ్ లేఖలో పేర్కొన్నారు. మదనపల్లె జిల్లా ఏర్పాటు చేసి ఆ జిల్లాకు రవీంద్రనాథ్ ఠాగూర్ లేదా అబ్దుల్ కలాం పేర్లను పెట్టాలని కోరారు. భారత జాతీయ గీతమైన జనగణమన తెలుగులో పురుడుపోసుకున్న ప్రాంతం మదనపల్లె కావడంతో... ఆ జిల్లాకు రవీంద్రనాథ్ ఠాగూర్ పెట్టాలని కోరారు. ఒకవేళ కుదరకపోతే బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన అబ్దుల్ కలాం పేరును పెట్టాలని సూచించారు. మదనపల్లెతో పాటు కడప జిల్లాలోని బద్వేలు జిల్లా ఏర్పాటుకు కూడా ప్రజల నుంచి డిమాండ్ గట్టిగా వస్తోందన్నారు. అక్కడి ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని బద్వేలు జిల్లాలను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఆ జిల్లాకు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి పేరును పెట్టాలని సూచించారు. బలహీన వర్గాల జాతిలో పుట్టి కాలజ్ఞానాన్ని అందించిన ఆయన పేరు పెట్టడం సముచితంగా ఉంటుందన్నారు. అలాగే ఉమ్మడి ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతాలైన గిద్దలూరు, మార్కాపురం, యర్రగొండపాలెం, కనిగిరి, దర్శి నియోజకవర్గాలతో మార్కాపురం కేంద్రంగా నూతన జిల్లా ఏర్పాటు చేయాలనే వాదన ఆ ప్రాంతంలో బలంగా వినిపిస్తోందన్నారు. పరిపాలనా సౌలభ్యంతో పాటు సేవలు మెరుగుపడాలనే ఉద్దేశ్యంతో అక్కడి ప్రజలు చాలా బలంగా నూతన జిల్లా ఏర్పాటును కోరుకుంటున్నారని తెలిపారు. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన కాటమరాజ చరిత్రకు ఆధారంగా విలసిల్లిన ప్రాంతాన్ని జిల్లాగా ఏర్పాటు చేసి... మనిషిగా జన్మించి పూజలు అందుకునే దేవుడిగా మారిన కాటమరాజు పేరుతో పొదిలి జిల్లాను ఏర్పాటు చేయాలని రామచంద్రయాదవ్ ఆ లేఖలో చంద్రబాబును విజ్ఞప్తి చేశారు.

## బీసీ సంక్షేమ శాఖకు స్కోచ్ అవార్డు

- హర్షం వ్యక్తం చేసిన మంత్రి సవిత
- బీసీలపై సీఎం చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనం ఈ అవార్డు



**అమరావతి,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** బీసీ సంక్షేమ శాఖకు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు వరించింది. వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధతమయ్యే నిరుద్యోగ బీసీ యువతకు ఉచిత శిక్షణ అందజేసినందుకు గానూ 2025 సంవత్సరానికి సంబంధించి ఈ అవార్డు లభించింది. ఈ అవార్డును ఈనెల 20 తేదీన న్యూఢిల్లీలో జరిగే కార్యక్రమంలో అందజేయనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డీఎస్సీ, సివిల్ సర్వెసెస్ కు ఉచిత కోచింగ్ అందజేశారు. 16,347 టీచర్ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ నిర్వహణ చేపట్టింది. అత్యధిక ఉపాధ్యాయ పోస్టులను బీసీ నిరుద్యోగ యువత సాధించాలన్న లక్ష్యంతో బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా అన్ని జిల్లా కేంద్రాల్లోనూ ఉచిత కోచింగ్ సెంటర్లు ప్రారంభించింది. ఈ ఉచిత శిక్షణ కేంద్రాల ద్వారా 1,674 మందికి కోచింగ్ అందజేశారు. వారికి నెలకు రూ.1500ల చొప్పున స్టయిఫండ్, పుస్తకాల కొనుగోలు మరో రూ.1000లు అందజేశారు. ఆన్ లైన్ లోనూ ఉచిత డీఎస్సీ కోచింగ్ నిర్వహించగా, 4,774 మందికి ఈ శిక్షణను వినియోగించుకున్నారు. ఇలా ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా 6,470 మందికి బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా మెగా డీఎస్సీ సన్నద్ధతకు ఉచిత శిక్షణ అందజేశారు. సివిల్ సర్వెసెస్ కు కూడా 83 మంది బీసీ అభ్యర్థులకు కూటమి ప్రభుత్వం ఉచిత శిక్షణ అందజేసింది. ఈ శిక్షణల ద్వారా వందలాది మంది బీసీ అభ్యర్థులు టీచర్, గ్రూప్-1, రైల్వే సహా వివిధ ప్రభుత్వ ఉద్యోగాలను సాధించగలిగారు.

**స్కోచ్ అవార్డు రాకపై మంత్రి సవిత హర్షం..** బీసీ సంక్షేమ శాఖకు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు వరించడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తం చేశారు. నిరుద్యోగ బీసీ యువతను ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నత స్థానాల్లో నిలపాలన్న లక్ష్యంతో మెగా డీఎస్సీ, సివిల్ సర్వెసెస్ కోచింగ్ అందజేసినట్లు తెలిపారు. ఉచిత శిక్షణ ద్వారా ఎందరో బీసీ అభ్యర్థులు పలు ప్రభుత్వం ఉద్యోగాల్లో స్థిరపడ్డారన్నారు. బీసీ యువత ఉన్నతికి సీఎం చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధికి ఈ అవార్డు నిదర్శనమన్నారు. జగన్ ప్రభుత్వంలో బీసీలు తీవ్ర నిరాదరణకు గురయ్యారన్నారు. బీసీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించారన్నారు. బీసీల స్వయం ఉపాధి యూనిట్లు అందజేయకుండా నోట్లో మట్టికొట్టారన్నారు. నా బీసీలంటూ వెనుకబడిన తరగతుల వారిని జగన్ ఓటు బ్యాంకుగానే చూశాడన్నారు. బీసీల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. ఈ అవార్డు రాకతో తమపై మరింత బాధ్యత పెరిగిందని మంత్రి సవిత తెలిపారు.

## సీనియర్ జర్నలిస్టు బాబురావుకు అరుదైన గౌరవం



**ప్రత్తిపాడు,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** ప్రత్తిపాడు నియోజకవర్గంలో సీనియర్ జర్నలిస్టుగా మూడున్నర దశాబ్దాలుగా సేవలందిస్తున్న కొత్తూరు బాబురావుకు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం అరుదైన గౌరవం లభించింది.. కాకినాడలో నివాసముంటున్న జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పరస సత్యనారాయణ ప్రత్యేకించి ధర్మవరం వచ్చేసి సీనియర్ జర్నలిస్టు బాబురావు కు సాలువా కప్పి ఘనంగా సన్మానించి మెమొంటో అందజేసారు... 30 ఏళ్ల క్రితం పరస రామం మెమోరియల్ ట్రస్టు ఏర్పాటు లో జర్నలిస్టు బాబురావు ఇచ్చిన ప్రోత్సాహం తనకెంతో స్ఫూర్తినిచ్చిందని పరస తెలిపారు. ఉపాధ్యాయ రంగం లో అందించిన సేవలతో పాటు,తమ తండ్రిగారి పేరిట ఏర్పాటు చేసిన పరస రామం ట్రస్టు ద్వారా ఎన్నో సామాజిక సేవలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సేవల ద్వారా జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయి లలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు, అనేక బిరుదులు తో కూడిన ప్రోత్సాహకాలు తన కు లభించాయని.. ఇందు కు జర్నలిస్ట్ బాబురావు సేవలు మరపురానివని మర్చిపోలేనివని అందు కే ఆయనను కాకినాడ నుంచి ధర్మవ రం వచ్చేసి సన్మానిస్తున్నట్టు పరస సత్యనారాయణ తెలిపారు.. దీంతో తనను గుర్తు పెట్టుకుని మరీ సన్మానించి అభినందించిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పరస సత్యనారాయణకు జర్నలిస్టు బాబురావు కృతజ్ఞతలు తెలిపారు.

## లక్ష మంది ఆక్వా కార్మికుల ఉపాధి కాపాడాలి



**కాకినాడ,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న 50శాతం సుంకాల వల్ల కాకినాడ జిల్లా ఆక్వా రంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడిందని తక్షణమే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలగజేసుకొని ఆక్వా పరిశ్రమలు మూతపడకుండా, కార్మికుల తొలగింపులు జరగకుండా చర్యలు తీసుకోవాలని శుక్రవారం సిఐటియు కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి, జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్లు మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో సుమారు 1,50,000 ఎకరాల్లో ఆక్వా సాగు జరుగుతుందని, సంవత్సరానికి 10 లక్షల టన్నుల ఆక్వా ఉత్పత్తులు జిల్లా నుండి ఎగుమతి అవుతున్నాయని చెప్పారు. కోనపాపపేట సముద్ర తీరంలో ఏర్పాటుచేసిన హేచరీస్ జిల్లా వ్యాప్తంగా విస్తరించి ఉన్న ఆక్వా ఫీడ్ తయారీ పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్లలో సుమారు లక్షమంది కార్మికులు ప్రత్యక్ష ఉపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. ఆక్వా సాగు యంత్రాలు, మందులు అమ్మే దుకాణాల ద్వారా మరో 50 వేలమంది పరోక్ష ఉపాధి పొందుతున్నారని, ఈ సంక్షోభం కారణంగా అనేక చిన్న యూనిట్లు మూసివేసారని వెల్లడించారు. నెక్కంటి, దేవి, అవంతి, అపెక్స్ వంటి పెద్ద యూనిట్లలో ప్రొడక్షన్ని 50 శాతానికి పరిమితం చేసి ఆ మేరకు కార్మికులను తొలగిస్తున్నారని కొన్ని పరిశ్రమల్లో ఎనిమిది గంటల స్థానంలో 12 గంటలకు పనిని పెంచుతూ సంక్షోభ నష్టాన్ని కార్మికులపై నెడుతున్నారని విమర్శించారు. జిల్లా ప్రజలు ఎన్నో ఆశలతో కూటమి ప్రభుత్వానికి ఓటేసి ఏడుగురు ఎమ్మెల్యేలను, ఒక ఎంపీని, డిప్యూటీ సీఎంని గెలిపిస్తే కొత్తగా ఉపాధి కల్పించడం పక్కనపెడితే, ఉన్న ఉపాధి కూడా పోతుంటే అలా చూడడం తప్పా సమస్య పరిష్కారానికి చొరవ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పరిశ్రమల్లో కార్మిక శాఖ, ఫ్యాక్టరీ ఇన్స్ ఫెక్టర్, ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేసి ఎప్పటికప్పుడు సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసే వారిని, ఇప్పుడు పూర్తిగా తనిఖీలను నిషేదిస్తూ చట్టం చేయడంతో పరిశ్రమల్లో వస్తున్న మార్పులు బయటకు తెలియనివ్వడంలేదని తెలిపారు. ప్రభుత్వానికి కావలసిన విదేశీ మార్గద్రవ్యం ఈ ఆక్వా ఎగుమతుల ద్వారా వస్తుందని ఇప్పుడు అది సుంకాల ప్రభావంతో పడిపోయిందని, లక్ష నుండి నాలుగు లక్షల వరకు నష్టాన్ని ప్రతి ఆక్వా రైతు భరించాల్సి వస్తు ఒదని తెలిపారు. ఇంత సంక్షోభంలో ఆక్వా రంగం ఉంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గానీ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ పెద్దలు గాని తమకి పట్టనట్టు వ్యవహరించడం తగదన్నారు. కోల్పోయిన అమెరికా మార్కెట్ స్థానంలో కొత్త మార్కెట్లకు ఎగుమతి అవకాశాలు కల్పించి, ఆక్వా రైతులకు, పరిశ్రమ యాజమాన్యాలకు, జిల్లా కార్మికవర్గాన్ని ఆదుకోవాలన్నారు. జిల్లాలో ఏ ఒక్క కార్మికున్ని తొలగించినా ఉద్యమిస్తామని శేష బాబ్జి, రాజ్ కుమార్లు హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కోశాధికారి మలకా రమణ, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, రాణి తదితరులు పాల్గొన్నారు

## పదోన్నతి పొందిన ఉద్యోగులకు ఘనంగా సత్కారం మరియు వీడ్కోలు



**విజయవాడ,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** ఠాగూర్ స్మారక గ్రంథాలయం నందు రికార్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న జె.శంకర్ మరియు ఇటీవల సాధారణ బదిలీలో భాగంగా ఠాగూర్ స్మారక గ్రంథాలయం నుండి ఆగిరిపల్లి శాఖా గ్రంథాలయానికి బదిలీ అయిన ఈ.జి.యస్.వి.కుమార్ లను శుక్రవారం ఠాగూర్ గ్రంథాలయ సిబ్బంది మరియు పాఠకులు ఘనంగా సత్కరించటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రంథాలయ అధికారిణి కె.రమాదేవి మాట్లాడుతూ ఇటీవల కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ లో పదోన్నతుల్లో భాగంగా ఈ ఠాగూర్ గ్రంథాలయం లో రికార్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న జె.శంకర్ జూనియర్ అసిస్టెంట్ గానూ, ఈ ఠాగూర్ గ్రంథాలయంలో విధులు నిర్వహించి జూన్ మాసంలో సాధారణ బదిలీలో భాగంగా ఆగిరిపల్లి శాఖా గ్రంథాలయానికి బదిలీ అయిన ఈ.జి.యస్.వి. కుమార్ ఎల్ జి ఎస్ నుండి రికార్డ్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందారని తెలిపారు. ఈ సంధర్భంగా వారు పదోన్నతి ఉత్తర్వులు కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ మరియు కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇంచార్జి అయిన గీతాంజలి శర్మ, ఐఏఎస్ చేతుల మీదుగా ఉత్తర్వులు అందుకున్నారు అని తెలిపారు. వీరికి పదోన్నతి కల్పించిన సంస్థ కార్యదర్శి వారు వేములపల్లి రవికుమార్ కి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాం అని అన్నారు. ద్వితీయ శ్రేణి గ్రంథపాలకురాలు జి.ఉమారాణి మాట్లాడుతూ వీరు పదోన్నతి పొందిన సందర్భంగా చాలా సంతోషంగా ఉందని వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాం అని అన్నారు. ఠాగూర్ గ్రంథాలయ సిబ్బంది మాట్లాడుతూ పదోన్నతి పొందిన వీరు బాగా పనిచేసి ఉద్యోగానికి వన్నె తేవాలని, మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు.అనంతరం ఇరువురిని ఠాగూర్ గ్రంథాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాణిరుద్రమదేవి పాత్రలో ప్రశంసలు పొందిన "హిస్టరీ లెక్చరర్"డాక్టర్ పామర్తి లీలావతి



**విజయవాడ,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** రామకృష్ణా నాట్య మండలి, భగవాన్ శరణం కల్చరల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యం లో శ్రీ కౌతా పూర్ణానంద కళావేదిక, విజయవాడ లో ఏకపాత్రాభినయ పోటీలు నిర్వహించడం జరిగింది. రాష్ట్రం నలు మూలల నుండి అనేక మంది కళాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకురాలు డాక్టర్ పామర్తి లీలావతి చారిత్రక పాత్ర రాణి రుద్రమదేవి పాత్రను అభినయించారు. ఇది ఆమెకు తొలి కళారంగ ప్రదర్శన కాగా ప్రముఖ జానపద గాయకుడు దామోదర గణపతి లీలావతికి పాత్రభినయానికి తర్ఫీదునిచ్చారు. తొలి ప్రయత్నం లోనే ఎంతో చక్కని అభినయాన్ని ప్రదర్శించారని నిర్వహకులు జి. శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. నిర్వహక సభ్యురాలు గంధం రాజేశ్వరి గ జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని డాక్టర్ లీలావతి కి అదచేశారు.ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఒక అధ్యాపకురాలు ఇటువంటి చారిత్రక ప్రదర్శన ఇవ్వడం ఒక ఉపాధ్యయుడిగా తనకు గర్వకారణం గా ఉందని దామోదర గణపతి పేర్కొని ఆశీస్సులు అందించారు. భవిష్యత్ లో ఈ పాత్ర ద్వారా ఖ్యాతిని గడించాలని దీవించారు.

## ఎల్.బి.ఆర్ .సి.ఇ లో ఉపాధ్యాయ దినోత్సవం









**మైలవరం,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఐక్యూఏసి (IQAC), ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమనైదని, విద్యార్థులకు గురువు తండ్రి మరియు దైవం లాంటి వారని, వారు ఉన్నత స్థాయికి ఎదిగేలా తమ వంతు కృషి చేయాలని మరియు విద్యలోనే కాకుండా వారికి క్రమ శిక్షణ, మంచి అలవాట్లను నేర్పాలని,ఉపాధ్యాయ వృత్తికి వన్నె తేవాలని సూచించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ విభాగా లలోని ఉత్తమ అధ్యాపకులను ఎంపిక చేసి వారికీ "బెస్ట్ టీచర్" అవార్డులను కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి అందచేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి , డీన్ అకాడమిక్స్ డా.ఎం .శ్రీనివాస రావు , IQAC కో ఆర్డినేటర్ డా.కె.ఆర్.యల్.ప్రసాద్ అన్ని విభాగముల విభాగాధిపతులు, అధ్యాపకు లు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం..




**గిద్దలూరు,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** గిద్దలూరు నగర పంచాయతీలోని గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో విశ్వభారతి హై స్కూల్ ల్లో రామిరెడ్డి అధ్యక్షతన గురుపూజోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణానికి చెందిన డాక్టర్ మొర్రి. పిచ్చయ్యను మెమొంటోతో, దుశ్శాలువతో, పూలమాలతో ఘనంగా సత్కరించారు. వీరు హిందీ ఉపాధ్యాయులుగా కొమరోలు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అల్లీనగరంలో పనిచేస్తున్నారు. వీరు తన వార్షిక వేతనంలో 20 శాతం డబ్బులను పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి ఖర్చు చేస్తున్నారు. అంతేకాకుండా అత్యాధునిక బోధనా పద్ధతులను ఉపయోగిస్తూ విద్యార్థులకు పాఠాలు సులువుగా అర్థమయ్యే విధంగా బోధిస్తున్నారు. హిందీ విషయపరంగా ప్రభుత్వ పాఠ్యపుస్తక రచయితగా, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ గా పని చేయుచున్నారు. వీరు చేసిన విశిష్ట సేవలను గుర్తించి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ వారు ఈ పురస్కారాన్ని ప్రధానం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీంద్రారెడ్డి, గంజి వీరయ్య, స్వరూపారెడ్డి, నారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు,ఆదిలక్ష్మి రంగస్వామి రెడ్డి, జయరావు, ఓబులేసు , శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా నర్సింగ్ స్కూల్ లో కెరియర్ గైడెన్స్



**కాకినాడ,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** పల్లంరాజు నగర్ లో గల మదర్ థెరిస్సా స్కూల్,కాలేజీ అఫ్ నర్సింగ్, ట్రినిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నర్సింగ్, పారామెడికల్ కెరీర్ గైడెన్స్ కార్యక్రమం శుక్రవారం మదర్ థెరిస్సా స్కూల్,కాలేజీ అఫ్ నర్సింగ్ లో జరిగింది.ఈ కార్యక్రమంలో మదర్ థెరిస్సా స్కూల్,కాలేజీ విద్యార్థులు,వైద్య సంబంధిత ఉద్యోగ అవకాశాలలో ఆసక్తి చూపుతున్న యువత పాల్గొన్నారు.ఫెసిలిటేర్ గా లక్ష్మి రావు, ట్రైనింగ్ డైరెక్టర్, డాల్ఫిన్ కన్సల్టేషన్,హైదరాబాద్ ముఖ్య అతిధిగా హాజరై, నర్సింగ్,పారామెడికల్ రంగంలో ఉన్న అవకాశాలపై విలువైన మార్గదర్శకత్వం ఇచ్చారు. భారతదేశంలోనే కాకుండా విదేశాలలో కూడా ఈ రంగంలో ఉన్న విస్తృత అవకాశాలను వివరించి, విద్యార్థుల కఠిన శ్రమ క్రమశిక్షణ, నైపుణ్యాల అభివృద్ధి ద్వారా ఒక గొప్ప భవిష్యత్తును నిర్మించుకోవచ్చని తెలిపారు.ముఖ్య అతిధులుగా డాక్టర్ రావు (రిటైర్డు కల్నల్ ) సుగుణ, (రిటైర్డ్ ప్రిన్సిపాల్, నర్సింగ్ విభాగం,రంగ రాయ మెడికల్ కాలేజీ) మదర్ థెరిస్సా స్కూల్, కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సెక్రర్, కరస్పాండెంట్ ఇందుపల్లి వసంత కుమారి, కారుణ్య ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ కె.ఎ. ఆనంద్ కుమార్, విజయ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సెక్రటరీ & కరస్పాండెంట్ వి.విజయ లక్ష్మి హాజరై విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో విలువల ప్రాధాన్యతను వివరించారు. డాక్టర్ రావు, తన అనుభవాన్ని పంచుకుంటూ, ఒక వైద్య వృత్తి నిపుణుడు కేవలం జ్ఞానం మాత్రమే కాకుండా, సేవ భావం, కరుణ, ధైర్యం కూడా కలిగి ఉండాలని చెప్పారు.సుగుణ నర్సింగ్ విద్యలో సేవా తత్వం, క్రమ శిక్షణ, నిరంతర అభ్యసం అవసరమని తెలియజేసారు. ట్రినిటీ హాస్పిటల్స్ డైరెక్టర్ బ్రదర్ రిక్కీ గూటం మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని విద్యా రంగంలో కేరిర్ ప్రారంభించాలనుకునే వారికీ ఇది ఒక మంచి వేదిక అని తెలియ జేశారు. ఈ కార్యక్రమనికి బ్రదర్ ఎమ్ ఎస్ జోయల్ రాజు, రెవ. బి డేవిడ్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు తమ సందేహాలను అడిగి సమాధానాలు పొందారు. విదేశీ ఆసుపత్రులలో ఉద్యోగ అవకాశాలు, నార్సింగ్ స్పెలైజేషన్లు ,పారామెడికల్ రంగంలో పెరుగుతున్న అవకాశాలపై అవగాహనా పొందారు.

## ఎమ్మెల్యేని సన్మానించిన కూటమి నాయకులు



**తిరువూరు,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** తిరువూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసిన కూటమి పార్టీ నాయకులు..ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు చదువుకు ఆర్థిక సహాయం చేసిన వారి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి కారుకులైన గురువర్యులు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు కు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు..అనంతరం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ను శాలువా తో సన్మానం చేసిన కూటమి నేతలు..ఎమ్మెల్యే ను కలిసినవారు సీనియర్ నాయకులు తాళ్ళూరి రామారావు లింగినేని సుధాకర్ (అడ్వకేట్) ఊయ్యారు జయప్రకాష్ (డింబు) పసుపులేటి రవీంద్ర పెరుమాళ్ళ మనోజ్ బత్తుల వెంకటేశ్వరరావు రామిశెట్టి జగన్ శరత్ చిలకా వినోద్

## ఉపాధ్యాయుడే సమాజానికి దిక్సూచి





**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా నూజివీడు మండలం మద్దాయి కుంట గ్రామం హై స్కూల్ నందు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రధాన ఉపాధ్యాయులు దారపు రెడ్డి భాస్కరరావు భారతరత్న, భారత మొదటి ఉప రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఉపాధ్యాయ లోకానికి సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శప్రాయుడని, నేటి తరం ప్రతి ఉపాధ్యాయులు ఆయన ను ఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయులకు తెలిపారు. ఒక దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుందని అందుకు ఉపాధ్యాయుడు సూత్రధారి అని ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను అర్థం చేసుకుని బాగా చదువుకొని ఉన్నత స్థితికి వెళ్ళాలని సూచించారు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా 9వ తరగతి విద్యార్థులు పి యశ్విత, డి దేవి, స్నేహ, సత్య ప్రణీత్, భరత్ తదితరులు ఉపాధ్యాయులు వేషధారణలో స్వయం పరిపాలన తో ఆయా సబ్జెక్టులు పాఠ్యాంశాలు బోధించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎంసి చైర్మన్ ఎర్రబాల శివరామకృష్ణ, మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు యువరాజు, ఉపాధ్యాయులు నాగేంద్రరావు, నవ్య, శివ నాగరాజు టిటి భాస్కర్ జాన్సన్ తదితరులు పాల్గొని విద్యార్థుల సమక్షంలో ప్రధానోపాధ్యాయుల సేవలను కొనియాడి పాఠశాలను అభివృద్ధి పథంలో నడుపుతున్నారని భాస్కర్ రావుని శాలువా తో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులుకు విద్యార్థులు గిఫ్ట్ లను అందించారు.

## మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు



**తిరువూరు,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** తిరువూరులో మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు (మిలాద్-ఉన్-నబీ) వేడుకలు.మహమ్మద్ ప్రవక్త జన్మ దినాన్ని పురస్కరించుకొని ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం ఘనంగా జరుపుకున్న ముస్లింలు.గత రాత్రి నియోజకవర్గం పరిధిలోనీ ఆయా మస్జిద్లలో ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్న ముస్లింలు సోదరులు..శాంతి, ధర్మం, సమానత్వం, తొటి వారి పట్ల ఎలా మెలగాలో మహమ్మద్ ప్రవక్త నేర్పారని ఇస్లాం మత గురువు రిజ్వీ అన్నారు.ముస్లింలను ఆధ్యాత్మిక చింతన వైపు నడిపించారు. అల్లాహ్ మార్గం అనుసరణీయమని ప్రపంచానికి మహమ్మద్ ప్రవక్త చాటారని చెప్పారు. ముస్లింల ఆరాధ్య దైవంగా నిలిచి ఇస్లాం మతాన్ని స్థాపించిన చివరి ప్రవక్త మహమ్మద్ అని పేర్కొన్నారు.

## కూరసాల కు ఉప్పాల నివాళులు



**పెడన,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** కురసాల సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఉప్పాల రాము కాకినాడ మాజీ మంత్రివర్యులు మరియు ఉత్తరాంధ్ర రివిజనల్ కో-ఆర్డినేటర్ కురసాల కన్నబాబు తండ్రి సత్యనారాయణ ఇటీవల కొన్ని రోజుల క్రితం మరణించగా వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి చిత్రపటానికి నివాళులర్పించిన పెడన నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఉప్పాల రాము ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గ ప్రజాప్రతినిధులు రాజులపాటి అచ్యుతరావు గరికపాటి రామానాయుడు కొండవీటి నాగబాబు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఉపాధ్యాయ వత్తి ఎంతో పవిత్రం...



**గుడ్లవల్లేరు,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** ఉపాధ్యాయ వత్తి ఎంతో పవిత్రమైనదని గుడ్లవల్లేరు శ్రీ సాయి విద్యానికేతన్ అధినేత సింగంశెట్టి ఆదినారాయణ(చిన మాస్టారు) అన్నారు. ఆయన అధ్యర్యంలో పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన్ను టీచర్లు ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఎన్నో రంగాలకు చెందిన వేలాది మంది విద్యార్థులకు తాము చదువు చెప్పామని ఆదినారాయణ చెప్పారు. 1980వ సంవత్సరంలో ఉపాధ్యా వత్తిలో ప్రవేశించి 45ఏళ్ల పాటు విద్యార్థులకు చదువులు చెప్పి చిన మాస్టారుగా గుర్తింపు పొందటం తన పూర్వ జన్మ సుకతమన్నారు. ఉపాధ్యాయినులు షేక్ రహీమా, ఎస్.సువర్ణ, సిహెచ్.వెంకటేశ్వరమ్మ, డి.కమలాదేవి, ఎన్.మహాలక్ష్మి, కె.కుసుమ, దుర్గ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులే సమాజపద నిర్దేశకులు




**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందిస్తూ భావి భారత పౌరులుగా నవ సమాజ నిర్మాణానికి పునాదులు వేసేది ఉపాధ్యాయులేనని లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ అధ్యక్షులు పంచకర్ల రమేష్ చక్రవర్తి అన్నారు. హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ ఆవరణలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాపులపాడు మండల వ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహిస్తూ సహకారం అందిస్తున్న 9మంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మాకినేని శ్రీనివాసరావు, కోశాధికారి అక్కినేని రాఘవేంద్రరావు, నందిగం స్వామి, మేడికొండ బుచ్చి పాపయ్య, చలసాని వెంకటేశ్వరరావు, కల్లేపల్లి నారాయణరావు, నందూరి శర్మ, పూర్ణచంద్రరావు, రమేష్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## ఫుట్ బాల్ క్రీడాకారిణి చి. తాడిబోయిన శ్రీలక్ష్మికి అభినందన



**పెద్దకాకాని,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** గుంటూరు జిల్లా, పెద్దకాకాని మండలం, ఉప్పలపాడు గ్రామంలో ఉప్పలపాడు జడ్పీ హైస్కూల్లో జరిగిన టీచర్స్ డే సందర్భంగా జడ్పీ స్కూల్లో ఫస్ట్ వచ్చిన విద్యార్థిని తాడిబోయిన శ్రీలక్ష్మిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, గ్రామ సర్పంచి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ బూసి బాబు, గ్రామ టిడిపి ప్రెసిడెంట్ సుబ్బారావు లు కార్యక్రమానికి హాజరై తాడి బోయిన శ్రీలక్ష్మిని అభినందించటం జరిగింది. భవిష్యత్తులో బాగా చదివి కాలేజీ ఫస్ట్ రావాలని స్పోర్ట్స్ లో మంచి ప్రతిభ చూపించి జాతీయస్థాయిలో ఫుట్ బాల్ గేమ్స్ ఆడి దేశానికి రాష్ట్రానికి జిల్లాకి గ్రామానికి పేరు తీసుకురావాలని కొని ఆడారు.

## అవనిగడ్డ కోడూరు ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదం

### -రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందిన నాగరాజు



**కోడూరు,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** రోడ్డు ప్రమాదం సంభవించి ఒకరు మృతి చెందిన సంఘటన అవనిగడ్డ కోడూరు ప్రధాన రహదారిపై చోటు చేసుకుంది. శుక్రవారం విశ్వనాధపల్లి గ్రామానికి చెందిన బత్తుల నాగరాజు(46) అవనిగడ్డ వెళ్లి వస్తుండగా రామచంద్రాపురం గ్రామం వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోయాడు. ప్రమాదంలో తలకి బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే నాగరాజు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. అవనిగడ్డ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు

# ప్రధాని నరేంద్ర మోడీకి పాలాభిషేకం




**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 5 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ లోని ఆర్.బి.ఆర్ అపార్ట్మెంట్ ప్రాంగణంలో జి.ఎస్.టి నీ తగ్గిస్తూ నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయాలకు స్వాగతిస్తూ మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి ఏర్పాటు చేసి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా ఓబీసీ అధ్యక్షులు నాగేశ్వర్ గౌడ్,జిల్లా సెక్రెటరీ మాణిక్,ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి విజేందర్,సీనియర్ నాయకులు కుమారస్వామి,టి.రవి గౌడ్,గుండె గణేష్ ముదిరాజ్,పారినంది నాగులు,ప్రభాకర్ రావు,ప్రభాకర్ డివిజన్ ఉపాధ్యక్షులు సీ.అంజయ్య,కె.శివరాజ్ డివిజన్ జనరల్ సెక్రెటరీ లు జె.శ్రీను,కె.ప్రసాద్ బీజేవైఎం అధ్యక్షులు మన్యం ఎస్సీ అధ్యక్షులు బసవ శివ,రాము డేవిడ్ సిద్దు,వెంకట్,మహేష్ చోటు రామ్,వెంకట్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్ ఈకే విద్యాలయంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చుంచుపల్లి. మండలంలోని మాస్టర్ ఈకే విద్యాలయంలో కరస్పాండెంట్ రవికాంత్ ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎంతో ఓర్పుతో పాఠాలు చెబుతూ విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలిపే ప్రతి గురువు దైవంతో సమానమేనని అన్నారు మన సమాజంలో గురువుకు విశిష్ట స్థానం ఉంది అని తల్లిదండ్రులు తర్వాత గురువును పూజిస్తాం అని ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన మహనీయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా దేశానికి వారు చేసిన సేవలను స్మరించుకుంటూ గురువులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను తక్షణమే ప్రారంభించండి.

### మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి విజ్ఞప్తి



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 5 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మున్సిపల్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శిరీష తో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి సమావేశమయ్యారు.ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలు,కొనసాగుతున్న అభివృద్ధి పనులు,అలాగే చేపట్టవలసిన కొత్త కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు.ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న పనులను తక్షణమే ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేయాలని కార్పొరేటర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను కోరారు.గచ్చిబౌలి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే లక్ష్యమని కార్పొరేటర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఏఈ రషీద్,రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు హనుమంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గల్లిక గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గణనాధుని పూజలు

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 5 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం లింగంపల్లి డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ లో గల్లిక గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నవరాత్రి పూజలు నిర్వహించారు.ఇందులో భాగంగా గురువారం రాత్రి జరిగిన లడ్డు వేలంపాటలో గణేశుని లడ్డూ బారి దార పలికింది.మొదటి లడ్డు గుంటి యాదగిరి సాగర్ 210000 దక్కించుకోగా రెండవ లడ్డు దయాకర్ సాగర్ 108000 కి కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు లడ్డును వారికి అందచేసి అభినందనలు తేలిపారు.అనంతరం వినాయక అనుగ్రహం వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా వుండలని ఆ దేవునికి పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మరియు భక్తులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేసినందుకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తేలిపారు.



# మనలో అజ్ఞాన పొరలు తొలగించి జ్ఞానదీప్తిని వెలిగించే వారే ఉపాధ్యాయులు

- మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్
- విద్యార్థుల సమస్యల కోసం ముందుండి సహాయమందించే మంచి మనసున్న నాయకుడు రెడ్డి శెట్టి శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలిపిన ప్రధానోపాధ్యాయుడు ఆజమ్ మొద్దన్

**జవహర్ నగర్, సెప్టెంబర్ 05:(వార్తా ప్రభ)**మనలో అజ్ఞాన పొరలు తొలగించి జ్ఞానదీప్తిని వెలిగించే వారే ఉపాధ్యాయులు అని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పునఃస్కరించుకొని జవహర్ నగర్ లోని ప్రాథమిక పాఠశాల ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులను ఆయన పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సన్మానించి ఉపాధ్యాయుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ మన వికాసానికి నిచ్చెన వేసిన అక్షర కార్మికుడు సమాజ దేవాలయానికి నిజమైన రక్షకులు ఉపాధ్యాయులు అని ఆయన తెలిపారు. మన సమాజంలో అమ్మానాన్నల తర్వాత స్థానం గురువులకు ఇచ్చారని ఆయన తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు అజమ్ మొద్దీన్ మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న సమస్యలను ఎప్పుడు రెడ్డి శెట్టి శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే ఆ సమస్యలను పరిష్కరించేవారని ఆయన తెలిపారు. ఎప్పుడు మా వెన్నంటే ఉండి విద్యార్థుల చదువు కోసం ఎలాంటి సహాయమడిగిన కాదనకుండా సహాయం చేసే మంచి మనసున్న మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ కు మా ఉపాధ్యాయుల తరఫున విద్యార్థుల తరఫున వారి తల్లిదండ్రుల తరఫున కూడా ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకుడు





రెడ్డి శెట్టి మహేష్, ఎండి నహీం, గడ్డమీది విజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా గణనాధుని పూజలు

### లడ్డు వేలంపాటలలో హోరా హోరీగా పోటీపడి దక్కించుకున్న భక్తులు



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 5 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్తా మహబూబ్ పేట్ లోని హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువైన గణనాధుని వద్ద గురు వారం సాయంత్రం, నిత్య పూజలు అందుకున్న లడ్డూ ప్రసాదం ల వేలం పాటలు పోటా పోటీగా నడిచాయి స్వామి వారి మొదటి పెద్ద లడ్డూ ను హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు 2,50,000 లకు దక్కించుకోగా రెండవ లడ్డూ ను 1,32,000 లకు సారా జీవన్,సంతోష్ లు వారి మాతృమూర్తి సారా నవనీత వారి కుటుంబ సభ్యులు వేలం పాట లో పాల్గొని స్వామి వారి లడ్డూ ను చేజిక్కించు కొన్నారు. 1983 నుండి అనవాయితీ గా ప్రతీ సంవత్సరం విఘ్నేశ్వర స్వామి నవరాత్రుల మహోత్సవం ను ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలియ జేశారు.స్వామి వారి లడ్డూ ప్రసాదం ను దక్కించుకున్న వారికి వారి కుటుంబ సభ్యులకు విఘ్నాలు తొలగించి విజయాలు సాధించేలా స్వామీ వారి కృపా కటాక్షముల ఉండాలని ఆకాంక్షించారు.వారికి శాలువా లతో సత్కరించి అభినందనలు తెలిపారు. అలాగే స్వామి వారి మెడలో వేసిన కండువా,పట్టు పంచే, కలశం ను పి.రాజేష్ గౌడ్ 15,100 కు వేలంపాట పాడి తీసుకున్నారు.వారిని కమిటీ సభ్యులు శాలువా తో సత్కరించి, స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళల వారి కుటుంబ సభ్యులకు ఉండాలి అని ఆకాంక్షించారు.

# లడ్డు వేలంలో రూ.57.116 లడ్డును దక్కించుకున్న బూడిద వెంకటేష్



**జవహర్ నగర్, సెప్టెంబర్ 05:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్, 28వ డివిజన్ మదర్ థెరిస్సా కాలనీలో నిర్వహించిన 9 రోజులు భక్తి శ్రద్ధ లతో నిత్య పూజాలందున్న గణపతి వద్ద గురువారం రోజున లడ్డు వేలం పాట నిర్వహించడం జరిగింది.బూడిద వెంకటేష్ వేలం పాట రూ. 57.116. యాభై ఏడువేల నూట పదహారు రూపాయలు పాట పాడి వెంకటేష్ మరియు ఫ్యామిలీ గణపతి లడ్డు 11.కేజీల లడ్డును దక్కించు కున్నారు. ఈ సందర్భంగా బూడిద వెంకటేష్ మాట్లాడుతూ మూడవ సారి గణనాధుని లడ్డు దక్కడం ఆనందంగా ఉందన్నారు. జవహర్ ప్రజలు బస్తీ వాలందరు ఆయురారోగ్యాలతో ఉండాలని గణపతి నీ ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు

**జవహర్ నగర్, సెప్టెంబర్ 05:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ పశ్చిమ శాఖ బిజెపి పార్టీ అధ్యక్షులు కమల్ ఆధ్వర్యంలో భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వం జిఎస్టి స్లాబ్ రెట్లు భారీగా తగ్గించడంతో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గనున్నాయి. మెడికల్, లైఫ్ ఇన్సూరెన్స్ పై జీఎస్టీ పూర్తిగా ఎత్తివేసారు. దీంతో దేశంలోని పేద మధ్యతరగతి ప్రజలకు భారీ లాభం చేకూరనున్న శుభ సందర్భంగా బాలాజీ నగర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి బిజెపి రాష్ట్ర జిల్లా మరియు స్థానిక నాయకులు పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ పశ్చిమ శాఖ బిజెపి అధ్యక్షులు కమల్ మరియు బిజెపి మరియు వివిధ మోర్చాలలో వివిధ స్థాయిల్లో బాధ్యతలు కలిగిన రాష్ట్ర నాయకులు రంగుల శంకర్ నేత, జిల్లా నాయకులు కుర్ర పుణ్యరాజు, మహేందర్ యాదవ్, మరాటి బాబు, లిఖిత యాదవ్, రెడ్డిశెట్టి మాధవి, సీనియర్ నాయకులు అశోక్ గౌడ్, స్థానిక నాయకులు వేపుల సన్నీ, ముచ్చర్ల



యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీ రెడ్డి, రవి ముదిరాజ్, కాషాపూర్ అనిల్, ఈశ్వర్ రెడ్డి, రామ్ లాల్, ధర్మేందర్, తదితరులు పాల్గొన్నారు.

# స్పిరిట్ మూవీ రైతు నర్సమ్మ వెంకటేశ్వర్ల ని అభినందించిన ఎమ్మెల్యే




**కూకట్ పల్లి,సెప్టెంబర్ 4(వార్తాప్రభ):**సరికొత్త కథతో తెరకెక్కిన స్పిరిట్ సినిమా హర్రర్ జోనర్లో మంచి కథాంశంతో ఈ సినిమా తెరకెక్కింది.అందులోనూ ఒక సాధారణ రైతు మహిళ ధైర్యం చేసి తను చిన్ననాటి కలని నెరవేర్చుకుంటూ తన జీవనాధారమైన పశువుల్ని, పొలాన్ని కూడా అమ్మి తీసింది అంటే ఆమె పట్టుదలను అభినందించ తగ్గ విషయం అని ఎమ్మెల్యే అన్నారు.స్పిరిట్ మూవీ పోస్టర్ ను లాంచ్ చేసిన శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు నరసమ్మ వెంకటేశ్వర్లు కు అభినందనలు తెలుపారు.సినీ ప్రేక్షకులు ఈ సినిమాను చూసి ఆదరించాలని అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ప్రొడ్యూసర్ రైతు నరసమ్మ మాట్లాడుతూ వండర్ సినిమాస్ లో మేము తీసిన స్పిరిట్ (ఈజ్ నాట్ వన్)' సినిమా సెన్సార్ కూడా పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది. సెప్టెంబర్ 26న లేదా అక్టోబర్ లేదా 3 న ఈ సినిమాను విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్తూ ఈ సినిమాలో రవిబాబు, సత్యప్రకాష్ చిత్రం శ్రీను, ప్రధాన పాత్రలో నటించారనీ చెప్తూ, సినిమాకు దర్శకత్వం సిహెచ్. వెంకట రవీంద్రనాధ్ ఎంఎస్., సంగీతం సంతోష్ కావల, సినిమాటోగ్రఫీ పి.భర్త రాజు కమల్, ఎడిటర్ కెవివై పాపారావు వ్యవహరిస్తున్నారని చెప్పారు

వార్తా ప్రభ

# హైదరాబాద్

# జీఎస్టీ సంస్కరణలు దేశానికి గొప్ప కానుక

### బిజెపి డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ ఎన్ వంశీ రెడ్డి



**కూకట్ పల్లి సెప్టెంబర్5(వార్తాప్రభ):**జీఎస్టీ సంస్కరణలు భారత దేశ ప్రజలకు గొప్ప కానుక అని వివేకానంద నగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు డాక్టర్ ఎన్. వంశీ రెడ్డి అన్నారు. జీఎస్టీ సంస్కరణలు చేసిన సందర్భంగా వంశీ రెడ్డీ ఆధ్వర్యంలో వివేకానంద నగర్ జాతీయ రహదారి వద్ద ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్ర పఠానికి పాలాభి శేకం చేశారు. ఈ సందర్భంగా వంశి రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కట్టించిన జీఎస్టీ రేట్లు తగ్గింపు ప్రక్రియల, సంస్కరణల ద్వారా సామాన్యులు ,రైతులు ,ఎంఎస్ఎమ్ఈలు, మధ్యతరగతి మహిళలు, యువతకు నేరుగా ఆర్థిక ఉపశమనం కలిగే విధంగా తీసుకున్న నిర్ణయాలను స్వాగతిస్తున్నామని వారు అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులకు, నాయకురాళ్ళు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి జీవితం నేటి తరానికి ఆదర్శం





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం నేటి తరానికి ఆదర్శంగా నిలవాలని పిసిసి సభ్యులు నాగ సీతారాములు, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు అన్నారు. సర్వేపల్లి జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధ్యాపక వృత్తి నుండి మొదలైన ఆయన ప్రస్థానం భారత దేశ ఉప రాష్ట్రపతిగా రాష్ట్రపతిగా ఎదిగే వరకు సాగిందని, భారత దేశ రాజకీయాల్లో ఆయన చెరగని ముద్ర వేసుకున్నారనీ, అలాంటి విద్యా కోవిధుని జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటామని తెలిపారు. విషయ పరిజ్ఞానం సమయస్ఫూర్తి, వాక్చాతుర్యం అత్యుత్తమ బోధన పరిణితి గల సర్వేపల్లి జీవితం నేటి తరానికి దిక్సూచి కావాలని, యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎందరో విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దుతూ ఉద్యోగాలు సంపాదించడానికి కృషి చేసిన గ్రంథపాలకురాలు జి మనీ మృదురలను సన్మానించారు

## జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను సాయి ఎక్సలెంట్ స్కూల్లో ఘనంగా నిర్వహించారు




**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జూలూరుపాడు, మండల కేంద్రంలోని పాపకొల్లు రోడ్డు నందు గల సాయి ఎక్సలెంట్ స్కూల్లో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ ఆరెబోయిన శారదాదేవి జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యారంగంలో చాలా ముఖ్యమైన పాత్ర పోషించారని కొనియాడారు. ఆయన పుట్టినరోజును జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. రాధాకృష్ణన్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న సమయంలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన విధానం ఉపాధ్యాయ వృత్తికి చాలా అవసరమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఉపాధ్యాయులు రకరకాల ఇబ్బందులను ఎదుర్కొంటూ విద్యా బోధనలు సాగించాల్సి వస్తుందన్నారు. ఉపాధ్యాయ వృత్తి చాలా ప్రాముఖ్యమైనదని, ఉపాధ్యాయులు అందరూ కూడా సమిష్టిగా కృషి చేసి పాఠశాల అభివృద్ధికి సహకరించాలన్నారు. అనంతరం స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ అలరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఆరె బోయిన హుస్సేన్, నాగలక్ష్మి, శివ కుమారి, ఉపాధ్యాయులు అశోక్, సత్యవతి, నవీన, అనిత, నవ్య, సరిత, దుర్గ భవాని, సరిత, ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## కవిత రాజకీయ భవితవ్యంపై కేటీఆర్ దెబ్బ?

బీఆర్ఎస్ వ్యవస్థాపకుడు కేసీఆర్ తర్వాత పార్టీలో వారసత్వం ఎవరిది అనే విషయంపై కొంతకాలంగా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో కేటీఆర్, కవిత మధ్య విభేదాలు మరింత స్పష్టంగా కనిపిస్తున్నాయి. కవితను పార్టీ నుంచి సాగనంపడంతో పార్టీలో వాతావరణం మారిపోయింది. ఇప్పుడు కవిత దూకుడుకు కల్లెం వేసేలా ఆమెను ఒంటరిని చేసే వ్యూహం అమలు అవుతున్నట్లుగా కనిపిస్తోంది. బీఆర్ఎస్ పార్టీలో కవితను సస్పెండ్ చేయడం కేవలం ఒక సాధారణ క్రమశిక్షణా చర్యగా చూడలేము. ఇది ఆమెను రాజకీయంగా ఒంటరిని చేసే ప్రణాళికలో మొదటి అడుగుగా భావించవచ్చు. కవితకు ఉన్న ప్రజాదరణ, ఆమె సొంతంగా నిర్మించుకున్న గుర్తింపును తగ్గించడం ఈ వ్యూహంలోని ప్రధాన లక్ష్యమని చెప్పవచ్చు. పార్టీ పదవుల నుంచి ఆమెను తొలగించడం ద్వారా ఆమె ప్రాముఖ్యతను తగ్గించే ప్రయత్నం జరుగుతోంది. తెలంగాణ జాగృతి కవితకు ఒక స్వతంత్ర వేదికగా పనిచేసింది. ఆమె తన రాజకీయ కార్యకలాపాలను, ప్రజా సంబంధాలను జాగృతి ద్వారా విస్తరించుకున్నారు. ఈ సంస్థపై కేటీఆర్ వర్గం పట్టు సాధించే ప్రయత్నం తాజాగా చేస్తోంది. జాగృతి నేతలతో ప్రెస్ మీట్ పెట్టించి కవితను విమర్శింపచేయడం ఈ వ్యూహంలో భాగంగా కనిపిస్తోంది. దీని ఉద్దేశం కవితకు ఉన్న చివరి బలాన్ని కూడా బలహీనపరచడమే. ఒక నాయకురాలికి సొంత వేదిక లేకపోతే, ఆమె తన ప్రభావశక్తిని కోల్పోతుంది. ఈ పరిస్థితి కవితకు ఎదురయ్యే అవకాశం ఉంది. పార్టీలో కవితను పక్కన పెట్టడం వెనుక రెండు ప్రధాన ఉద్దేశాలు కనిపిస్తున్నాయి. పార్టీలో అధికారం, ముఖ్యమైన పదవులు కేవలం కేటీఆర్ నియంత్రణలో ఉండాలని భావించడం. దీనివల్ల ఆయనకు తిరుగులేని అధికారం లభిస్తుంది. కేసీఆర్ తర్వాత ముఖ్యమంత్రి పదవికి లేదా పార్టీ నాయకత్వానికి సంబంధించి ఎటువంటి పోటీ లేదా సందేహాలు లేకుండా చేయాలని కేటీఆర్ భావిస్తున్నారని చెప్పవచ్చు. కవితను పూర్తిగా పక్కన పెట్టడం ద్వారా భవిష్యత్తులో వారసత్వ సమస్యలు తలెత్తకుండా నివారించవచ్చని ఆయన భావిస్తున్నారని తెలుస్తోంది. హరీశ్ రావు, సంతోష్ రావు వంటి కీలక నాయకులపై కవిత చేసిన తీవ్ర వ్యాఖ్యలు ఆమెకు మరింత ప్రతికూలంగా మారాయి. పార్టీలోని ఇతర నాయకులతో ఆమెకు ఉన్న సంబంధాలు దెబ్బతినడానికి ఈ వ్యాఖ్యలు కారణమయ్యాయి. ఈ విధంగా పార్టీలో ఏకాభిప్రాయాన్ని కోల్పోవడం, ఆమెకు వ్యతిరేకంగా ఉన్న శక్తులకు మరింత బలాన్నిచ్చినట్లైంది. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు బీఆర్ఎస్‌లో కేటీఆర్ అధికారాన్ని పెంచుతాయి. అయితే ఇది భవిష్యత్తులో పార్టీకి కొత్త సవాళ్లను తీసుకురావచ్చు. కవిత పూర్తిగా పార్టీ నుంచి బయటకు వెళ్లి, సొంతంగా ఒక వేదికను ఏర్పరచుకుంటే, అది బీఆర్ఎస్ ఓట్లను చీల్చడానికి దారితీస్తుంది. ఇది పార్టీకి నష్టాన్ని కలిగించవచ్చు.

## ఉర్దూ ఘర్, షాది ఖానా అభివృద్ధికి చర్యలు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి సూచనల మేరకు పేద ముస్లింలకు, ఉపయోగపడే ఉర్దూ ఘర్ షాది ఖానా ను అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు. 39 వ డివిజన్ కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ, జనసేన పార్టీ డివిజన్ అధ్యక్షులు ఏలూరి సాయి శరత్, కూటమి నేతలతో కలిసి గుప్తా సెంటర్ , ఈద్గా గ్రౌండ్ లోని షాది ఖానా ను ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న షాదీ ఖానాను అభివృద్ధి చేయడం ,మౌలిక వసతులను మెరుగు పరచి అందుబాటులోకి తీసుకుని రావడం ద్వారా పేద ముస్లిం , మైనారిటీ వర్గాలవారు తక్కువ ధరకే వివాహాలు, ఫంక్షన్లను నిర్వహించుకునే అవకాశం ఉందని కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ అన్నారు. ఉర్దూఘర్, షాదీ ఖానాలో మౌలిక వసతులను మెరుగుపరిచి అందుబాటులోకి తీసుకుని రావడానికి ఎమ్మెల్యే సుజనా చౌదరి కట్టుబడి ఉన్నారని కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు. షాదీ ఖానా అభివృద్ధికి అంచనాను రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచించామన్నారు. కూటమి నేతలు దుర్భేశుల హుస్సేన్,మంగళపురి మహేష్, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు దొడ్ల రాజా, కొల్లి దుర్గారావు, సప్పా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గురువు



దారి చూపేది గురువు
వెలుగు పంచేది గురువు
విద్యార్థుల భవితను
తీర్చిదిద్దేది గురువు
బోధ చేసేది గురువు
బాధ తీర్చేది గురువు
ఉత్తమ పౌరులుగా
ఇల నిలబెట్టేది గురువు
విద్య నేర్పేది గురువు
ఘనత చాటేది గురువు
ఉదయించే భాస్కరుడు
ఖచ్చితంగా గురువు
మేలు కోరేది గురువు
ప్రేమ సాగరం గురువు
ఎదిగితే జీవితాల్లో
మురిసిపోయేది గురువు
స్ఫూర్తినిచ్చేది గురువు
కీర్తి తెచ్చేది గురువు
కన్పించే ఇలవేల్పు
భూతలంలో గురువు
బహు పూజనీయుడు గురువు
నవ సమాజ సారథి గురువు
కడు అభినందనీయుడు
పాఠాలు నేర్పు గురువు

-గద్వాల సోమన్న
ఎమ్మిగనూరు, 9966414580

# విశ్వ మానవులకు మహ్మద్ ప్రవక్త సందేశాలు ఆచరణీయం

- మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు
- జెడ్,,ఎన్ ఎస్ హలీమ్ భాషీ ఆధ్వర్యంలో వెయ్యి మంది లంగర్ (అన్నదానం)





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విశ్వ మానవులకు మహ్మద్ ప్రవక్త సందేశాలు ఆచరణీయమని మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని హాజియా మసీదు గాంధీ బొమ్మ సెంటర్ లో శుక్రవారం మధ్యాహ్నం వెయ్యి మంది కి( లంగర్ ) అన్నదానం నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త 1500 వ, జన్మదినం సందర్భంగా జెడ్ ,ఎన్ ఎస్ హలీమ్ నిర్వాహకులు, 54 వ,డివిజన్ వైసీపీ మైనార్టీ నాయకులు షేక్ భాషీ ఆధ్వర్యంలో జరిగిన ఈ అన్నదానాన్ని మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ, ముస్లింలు ఏ పండుగలు చేసుకొన్నా భాషీ నేనున్నానంటూ ముందుకు వచ్చి అన్నదానం చేయడం హర్షనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హిస్టరీ అకాడమీ మాజీ డైరెక్టర్ వాజిత్ ఖాన్, వైసీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ అతీక్, మున్వర్ భాషా, షేక్ ఫారూఖ్,జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు డైరెక్టర్ యూనస్, పీర్ల పంజా ముతావల్లి షేక్ జిలానినూర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# షా జహూర్ ముసాఫర్ ఖానా కళ్యాణ మండపం నూతన పాలకవర్గానికి ఎంపీ అభినందనలు

*నియాయక పత్రం అందజేసిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)*
*ప్రెసిడెంట్ గా సయ్యద్ సలీమ్ నియామకం*
*పేద ముస్లిమ్స్ కు అండగా వుండాలని ఎంపీ కేశినేని శివనాథ్ సూచన*





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని షా జహూర్ ముసాఫర్ ఖానా కళ్యాణ మండపం కు కొత్త ఏర్పడిన పాలక వర్గం పేద ముస్లిమ్ కుటుంబాలకు అండగా నిలబడాలని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆకాక్షించారు. షా జహూర్ ముసాఫర్ ఖానా కళ్యాణ మండపం ప్రెసిడెంట్ గా నియమితులైన సయ్యద్ సలీమ్ తో పాటు కమిటీ సభ్యులకి అభినందనలు తెలిపి, రాష్ట్ర ప్రభుత్వం షా జహూర్ ముసాఫర్ ఖానా కళ్యాణ మండపంకు నూతన పాలక వర్గాన్ని నియమిస్తూ జారీ చేసిన జీవో పత్రాన్ని అందజేశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో శుక్రవారం రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లాహ్ ఆధ్వర్యంలో జహూర్ ముసాఫర్ ఖానా కళ్యాణ మండపం ప్రెసిడెంట్ సయ్యద్ సలీమ్ కమిటీ సభ్యులతో ఎంపీ కేశినేని శివనాథ్ ను కలిశారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ గా ఎన్నికైన సయ్యద్ సలీమ్ ను ఎంపీ కేశినేని శివనాథ్ శాలువాతో సత్కరించి పూల మొక్క అందజేశారు. షా జహూర్ ముసాఫర్ ఖానా కళ్యాణ మండపంకు నూతనంగా నియమితులైన ప్రెసిడెంట్ సయ్యద్ తో పాటు కమిటీ సభ్యులు షా జహూర్ ముసాఫర్ ఖానా కళ్యాణ మండపం అభివృద్ధికి కృషి చేయటంతో పాటు, ఇక్కడ వివాహాలు జరుపుకునే పేద వారికి అన్ని విధాలుగా తోడ్పాడు అందించాలన్నారు. అనంతరం ప్రెసిడెంట్ సయ్యద్ సలీమ్ కమిటీ తరపున ఎంపీ కేశినేని శివనాథ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నూతన పాలక వర్గంలో ప్రెసిడెంట్ గా సయ్యద్ సలీమ్, వైస్ ప్రెసిడెంట్-1గా షేక్ ఖాజా రహమతుల్లా, వైస్ ప్రెసిడెంట్ 2 గా సయ్యద్ ఇమ్రాన్, సెక్రటరీ గా షేక్ అమానుల్లా, కోశాధికారిగా సయ్యద్ ఖాదర్ హుస్సేన్, సభ్యులుగా షేక్ ఇస్మాయిల్, షేక్ ఫిరోజ్, షేక్ ఖాదర్ బాషా, షేక్ అబ్దుల్ బరి, సయ్యద్ హుస్సేన్ బాషా, షేక్ ఖలీల్ నియమితులైయ్యారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# "సి.వి.ఆర్.లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో సింగ్ నగర్ ఎమ్. కె. బేగ్ స్కూల్ లో ఉపాధ్యాయదినోత్సవ వేడుకలు





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సర్వేపల్లి రాధా కృష్ణ ఒక ఉపాధ్యాయునిగా జీవితం ప్రారంభించి, ఉప రాష్ట్రపతి గా, రాష్ట్రపతి గా ఎదిగిన మహోన్నత వ్యక్తి అని, వారి ఆదర్శాలను విద్యార్థులు అలవర్చుకుని ఉన్నత శిఖరాలను అందుకోవాలని కృష్ణా జిల్లా లయన్స్ క్లబ్ పాస్ట్ గవ్రనర్ దామర్ల శ్రీ శాంతి అన్నారు. విజయవాడ సి వి ఆర్ లయన్స్ క్లబ్ వారిచే సింగ్ నగర్ లోని ఎమ్. కె. బేగ్ మునిసిపల్ హైస్కూలులో ఉపా ధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. క్లబ్ ప్రెసిడెంట్ ఎ.లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ శాంతి ముఖ్య అతీథి గా పాల్గొని ప్రసంగించారు. ప్రథమ వైస్ గవర్నర్ ప్రసాద్ మాట్లాడుతూ తన పుట్టిన రోజును ఉపాధ్యాయ దినోత్స్వ వేడుకలు చేయాలని రాధా క్రిష్ణన్ చెప్పారని అన్నారు. ద్వితీయ వైస్ గవర్నర్ శ్రీనివాస రెడ్డి ఉపాధ్యాయులు సమాజానికి దిక్సూచి వంటి వారని అన్నారు. లయన్స్ క్లబ్ జిల్లా నాయకులు శరాబంది రావు,శ్రీనివాస రావు, ఎస్ కె అబ్దుల్ రశిద్,పి వి హనుమంత రావు, ఎమ్ ఎస్ ఇమాం బాసా,ప్రసంగించారు. ఉపాధ్యాయులను అతిధులు ఘనంగా సన్మానం చేశారు. పాల్గోన్న వారికి హెల్త్ క్యాంపు ను నిర్వహించారు. ఇంకా ఈ కార్య క్రమం లో క్లబ్ కార్యదర్సి పి వెంకటేశ్వర రావు, శ్రీను, వెంకట నారాయణ ,రుప్నాధ్, కృష్ణారావు, వెంకట రమణ,నందివాడ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# దేవీస్ లాబొరేటరీస్ సహకారంతో భక్తులకు తాగునీటి సదుపాయం

*రూ. 30 లక్షల విలువతో రెండు చోట్ల మంచినీటి ప్లాంట్‌లు శుక్రవారం ప్రారంభం.*







**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దేవస్థానం కార్యనిర్వహణాధికారి సీనానాయక్ చొరవతో, దేవీస్ లాబొరేటరీస్ సహకారంతో భక్తుల సౌకర్యార్థం దేవస్థానం ఆవరణలో రెండు తాగునీటి శుద్ధి ప్లాంట్‌లను నేడు ప్రారంభించారు. కార్యనిర్వహణాధికారి సీనానాయక్, వారి కుటుంబ సభ్యులతో కలిసి నూతనంగా ఏర్పాటు చేసిన ఈ నీటి ప్లాంట్‌లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందులో ఒకటి అద్దాల మండపం సమీపంలోని శివాలయం వద్ద, మరొకటి కొత్త పూజా మండపాల దగ్గర ఉన్న గోపికా కృష్ణుల బొమ్మల వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవో శీనా నాయక్ మాట్లాడుతూ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు దేవస్థానం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. భవిష్యత్తులో కూడా దాతల సహాయ సహకారాలతో మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రయత్నిస్తామని అన్నారు. ఈ రెండు నీటి ప్లాంట్‌ల ఏర్పాటుకు సహకరించిన దేవీస్ లాబొరేటరీస్ వారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భక్తులు ఈ సదుపా యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి పుణ్యక్షేత్రం సందర్శించే భక్తులకు దివిస్ లేబొరేటరీస్ యాజమాన్యం జల ప్రసాదాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు డిప్యూటీ కలెక్టర్/ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శీనానాయక్ అభినందనలు తెలిపారు. విజయవాడలో శ్రీ దుర్గ మల్లేశ్వర్ల స్వామి వారి దేవస్థానంలో దివిస్ లేబరేటరీస్ యాజమాన్యం మొత్తం సొమ్ము రూ 80 లక్షలతో ఐదు జల ప్రసాదాల కేంద్రాల ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చి గతంలో రెండు జల ప్రసాదాలను పూర్తిచేసి భక్తులకు మంచి నీటి సదుపాయం కల్పించారు. మిగిలిన మూడు జలప్రసాదాలో రె%శీ%డు జల ప్రసాదాలను పూర్తి చేసి భక్తులకు అందుబాటులో తేవడం జరిగింది మిగిలినా ఒక్క జల ప్రసాదము నిర్మించడానికి స్థలం నిర్ణయించడం జరిగింది. మిగిలిన పనులను వేగవంతం చేయాలని కోరారు. భక్తుల కోరికలు తీర్చే ఇలవేల్పు శ్రీ దుర్గ మల్లేశ్వర్ల స్వామి వారిని దర్శించేందుకు వేలమంది భక్తులు నిత్యం ఇక్కడికి వస్తుంటారని వారికి "దివిస్" జల ప్రసాదాన్ని పంపిణీ చేయడం భగవంతుడు కల్పించిన అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైదిక కమిటీ సభ్యులు మహర్షి , ఉప ప్రధాన అర్చకులు శంకర శాండిల్య , మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కోటేశ్వరావు, దేవస్థానం అధికార బృందం మరియు భక్తులు. దివిస్ ప్రతినిధులు బి. కిషోర్ కుమార్ సిహెచ్ శ్రీనివాసులు ఎస్. సాయి కృష్ణ, పాల్గొన్నారు.

# వేలంలో 18,500 కు లడ్డు దక్కించుకున్న రోకటి బ్రహ్మేంద్ర యాదవ్ దంపతులు.



**విజయవాడ, సెప్టెంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి):**స్థానిక విజయలక్ష్మి క్లాసిక్ అపార్ట్మెంట్ వారు నిర్వహించిన విఘ్నేశ్వరుని పూజా కార్యక్రమంలో పెద్దలు ప్రేమ్చంద్, కోటేశ్వరావు, బాబు లు శ్రీ శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ మెంబర్స్ నిర్వహించిన పూజా కార్యక్రమంలో లడ్డు వేలం పాట జరిగింది. ఈ లడ్డు వేలం పాటలో రోకటి బ్రహ్మేంద్ర యాదవ్ (మాజీ స్టేట్ వైసీపీ జనరల్ సెక్రెటరీ) రోకటి అరుణ యాదవ్ (వరల్డ్ హ్యూమన్ రైట్స్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్) లు ఖైరతాబాద్ నుంచి తెప్పించిన లడ్డును వేలంపాటలో 18,500 రూపాయలకి దక్కించుకున్నారు.

# ఈద్ మిలాదున్ నభి కార్యక్రమంలో పాల్గొన్న మాజి మంత్రి వెలంపల్లి

*ముస్లిం సోదరులకు మిలాదున్ నభి శుభాకాంక్షలు తెలిపిన మాజి మంత్రి వెలంపల్లి*



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిస్థానిక పంజా సెంటర్ వద్ద గురువారం రాత్రి మహ్మద్ అలీ యంగ్ ముస్లిం కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈద్ మిలాదున్ నభి కార్యక్రమంలో మాజి మంత్రి వెలంపల్లి పాల్గొన్నారు. విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు ముస్లిం సోదరులను కలిసి మిలాదున్ నబి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎదుటివారిపట్ల ప్రేమ, కరుణ కలిగి ఉండాలన్న మహ్మద్ ప్రవక్త బోధనలు మానవాళికి సదా అనుసరణీయమన్నారు. నేడు ఆయన జన్మదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు.

# కుండల బజార్ డ్రైనేజీ వ్యవస్థ కు పరిష్కారం



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 42 వ డివిజన్, క్రాంబ్వే రోడ్డు, కుండల బజార్ ప్రాంతంలో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న మురుగునీటి సమస్యకు పరిష్కారం లభించనుంది ఈ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో చిన్నపాటి వర్షం పడినా మురుగునీరు పొంగిపొర్లి నీరు నిలిచిపోవడంతో స్థానిక వాసులు ఇబ్బందులు పడుతున్నారు. లీకేజీ సమస్యను అరికట్టాలని కోరుతున్నారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, సర్కిల్ వన్ ఈ ఈ జే శ్రీనివాస్, ఎ ఈ ఖలీల్ భాష , 42 వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు పత్తి నాగేశ్వరరావు లతో కలిసి కుండల బజార్, హెచ్ బీ కాలనీ ప్రాంతాలలో పర్యటించారు. నివాసాల మధ్య వర్షపు నీరు నిలవడంపై ఈ ఈ జే శ్రీనివాస్ , ఎ ఈ ఖలీల్ భాష ను ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ వివరణ కోరగా స్థానిక 300 , ఎస్ ఎఫ్ టి మరియు 450 ఎస్ ఎఫ్ టి ప్రాంతాలలోని వర్షపు నీరు లోతట్టు ప్రాంతమైన కుండల బజార్ డ్రైనేజీ లో కలుస్తుందన్నారు. నూతన డ్రైనేజీల ఏర్పాటుకు అంచనా సిద్ధం చేసి ,కాల్వల విస్తరణ మరియు ఆధునికరించడం , లెవెల్ చేసి డైవర్షన్ చేయడం వంటి చర్యలను చేపడతామని ఈ ఈ శ్రీనివాస్ తెలిపారు.. త్వరితగతిన డ్రైనేజీ పనులను ప్రారంభించి పూర్తి చేయాలని ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో పశ్చిమ డ్రైనేజీ వ్యవస్థను పట్టించుకోకపోవడంతో మురుగునీరు నివాసాల మధ్య చేరుతుందని కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి చొరవతో పశ్చిమ లో డ్రైనేజీ వ్యవస్థకు పరిష్కారం లభిస్తుందని 42 వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు పత్తి నాగేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో సుజనా మిత్రా కోఆర్డినేటర్లు టీ తిరుపతి రెడ్డి, సప్పా శ్రీనివాస్, కొల్లి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ విఘ్నేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ చతుర్థి వేడుకలు

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హెచ్ బీ కాలనీ, ఎల్ ఐ సి బిల్డింగ్ వద్ద శ్రీ విఘ్నేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో గణేష్ చతుర్థి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు. గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. కమిటీ సభ్యులు కోపూరి గగన్, నాని, హాసన్ , నాగరాజు, హేమంత్ , చుండూరు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# నేరస్తులకు సింహస్వప్నం సగటు మనిషికి స్నేహ హస్తం

- ఫ్యాక్షనిజంను ఉక్కు పాదంతో అణిచివేసిన పోలీస్ అధికారి
- నక్సలిజంను నామరూపాలు లేకుండా చేసేందుకు బీజం
- ఆయుధం లేకున్నా సాయిధులను తరిమిన ధైర్యం ఆయనది



పోలీస్ యూనిఫాం అంటే కేవలం అధికారం కాదు, ప్రజల కోసం ప్రాణం అర్పించటం అని నిరూపించిన మహెూన్నత వ్యక్తిత్వం ఆయనది. సమైఖ్య ఆంధ్రప్రదేశ్ పోలీస్ చరిత్రలో చదలవాడ ఉమేశ్ చంద్ర ఐపీఎస్ అంటే మరుపు ఎరుగని పేరు, ఇది ఒక అమర వీరుని గాథ. కేవలం ముప్పై మూడు ఏళ్ల చిన్న వయస్సులోనే ప్రజల భద్రత కోసం ప్రాణాలు ధారపోసిన మహా మనిషి, పోలీస్ యూనిఫాం ధరించటం అంటే గొప్ప బాధ్యత అన్న విషయాన్ని తన జీవితం ద్వారా ప్రపంచానికి చాటి చెప్పారు. నేరస్థులను ఎదుర్కోవడంలో ఆయన చూపిన కఠినత్వం ఒక కోణం అయితే, ప్రజల పట్ల చూపిన మమకారం, మానవత్వం మరో కోణం. ఇలా భిన్న పార్శ్వాలకు న్యాయం చేయగలిగిన సమర్ధత ఆయనకే సొంతం. కర్తవ్యాన్ని నిర్వర్తించడంలో ప్రదర్శించిన అచంచల ధైర్యం ఉమేష్ చంద్రను ఇప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిపింది. పోలీస్ కు పర్యాయ పదమే ఉమేష్ చంద్ర అన్న తీరుగా జన జాగృతమై నిలిచారు. ఉమేశ్ చంద్ర ప్రస్థానం ప్రజలు మరువలేనిది. కడప జిల్లా ఎస్పీగా పనిచేసిన కాలంలో ఆయన చూపిన ధైర్యం నేటికీ జ్ఞాపకాల్లో నిలిచి ఉంది. అక్కడి ప్రజలు ఇప్పటికీ నాటి రోజులను కథలుగా చెప్పుకుంటుంటారు. నక్సలైట్లను ఎదుర్కోవడంలో ఉమేష్ చంద్ర చూపిన కఠిన వైఖరి ఆ తరువాత ఆయనను బలి కోరింది. అయితే, సాధారణ ప్రజలు, బాధితుల పట్ల చూపిన సానుభూతి ఆయనను ప్రజల మనిషిగా మార్చింది. ప్రజల సమస్యలు స్వయంగా వినటం, వారిని నేర ప్రవృత్తి నుంచి కాపాడటం, పోలీస్ స్టేషన్లను ప్రజలకు అండదండలు అందించే సేవా కేంద్రాలుగా మార్చడం ఇవన్నీ ఆయన అడుగు జాడలే. కడపలో ఆయనను పబ్లిక్ పోలీస్ (ప్రజల పోలీస్)గా పిలిచేవారు. ఉమేష్ చంద్ర కడప ఎస్పిగా ఉన్న సమయంలో పార్లమెంటు ఎన్నికలు జరిగాయి. వాటిని తనదైన శైలిలో నిర్వహించి వేలాది ప్రజలు స్వతంత్రంగా తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించారు. ఎంతలా అంటే ఉమేష్ చంద్ర లాంటి ఒక్క అధికారి ఉంటే చాలు ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతున్నంతగా. 1991 బ్యాచ్ ఐపిఎస్ అధికారిగా ఎంపికైన ఉమేష్ చంద్ర 1999లో మృతి చెందారు. మొత్తంగా ఆయన పదవీకాలం ఏడెనిమిది సంవత్సరాలు మాత్రమే. కాని ప్రతి పోస్టింగ్ సంచలనమే. కులం, మతం, ప్రాంతం తేడా లేదు ఆయన కళ్లముందున్నవి రెండే అంశాలు. సదరు వ్యక్తి దోషా, నిర్దోషా అన్నది మాత్రమే. నేరస్తుడయితే అణిచివేతే. నిరపరాధిగా భావిస్తే తానే అండ దండ.

**అమర వీరుడి అఖరి క్షణాలు** 1999 సెప్టెంబర్ 4న హైదరాబాద్ ఎస్.ఆర్.నగర్ సెంటర్ వద్ద నక్సలైట్లు జరిపిన దారుణ దాడిలో ఉమేశ్ చంద్ర వీర మరణం పొందారు. ఆయన మృతి ఈ దేశ పోలీసు చరిత్రలోనే అజరామర వీరగాథగా నిలిచింది. ఆ భయానక ఉదయం ఉమేశ్ చంద్ర పై నక్సలైట్లు దాడి చేశారు. అకస్మాత్తుగా జరిగిన ఈ ఘటనలో గన్‌మాన్ రామచంద్ర రెడ్డి, డ్రైవర్ సత్యనారాయణలతో పాటు ఆయన సైతం బలయ్యారు. కానీ చివరి క్షణం వరకూ ఆయన ధైర్యాన్ని విడిచిపెట్టలేదు. చావుకు ఎదురు వెళ్లారు. తుపాకీ లేకపోయినా దుండగులను నిలువరించే ప్రయత్నం చేశారు. ఆయుధం లేనప్పటికీ వెనక్కి తగ్గలేదు. తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కొద్ది నిమిషాల పాటు సాయుధ నక్సలైట్లకు ఎదురు నిలిచారు. వారిని పరుగులు పెట్టించారు. ఉమేష్ చంద్ర వద్ద ఆయుధం లేదని గమనించిన దుండగులు కురిపించిన బుల్లెట్లు ఆయన శరీరాన్ని ఛిద్రం చేశాయి. ఆయన రక్తం నేలపై చిందింది. ఆయన పేరు ఆకాశంలో శాశ్వత జ్యోతి అయింది. ఆయన వీరత్వం గగనాన్నంటింది. అకస్మాత్తుగా ఎదురైన ప్రమాదంలోనూ ఆయన చూపిన ధైర్యం, ఆ ఉద్విగ్న క్షణాలను వీరోచిత గాథగా మార్చింది. నిజానికి తన ప్రాణం కాపాడుకోవాలనుకుని ఉంటే సాధ్యమయ్యేదెమో. కాని ఆయన ఆ పని చేయలేదు. మృత్యువుకు ఎదురు వెళ్లారు. ప్రాణం తృణ ప్రాయం అన్న తీరుగా పోరాడారు. కొన్ని నిమిషాల పాటైనా ప్రత్యర్థులకు భయం చూపారు. వారిని పరుగులు పెట్టించారు. చివరకు విధి ఆడిన వింత నాటకంలో నేలకొరిగారు.

**కాలేజీలో గోల్డ్ మెడల్ – విశ్వవిద్యాలయంలో టాపర్** 1966 మార్చి 29న గుంటూరు జిల్లా పెదపూడి గ్రామంలో జన్మించిన ఉమేశ్ చంద్ర చిన్నప్పటి నుంచే క్రమశిక్షణ, సత్యనిష్ఠతో ముందుకు సాగారు. హైదరాబాదు పబ్లిక్ స్కూల్‌లో చదువుకుని, నిజాం కాలేజీలో తన మేధస్సుతో ఎకానమిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. ఆ తర్వాత ఉస్మానియా యూనివర్సిటీలో ఎకానమిక్స్‌లో మాస్టర్స్ పూర్తి చేసి యూనివర్సిటీ టాపర్‌గా నిలిచారు. విద్యలోనే కాదు, సమాజం కోసం ఏదో చేయాలనే తపనలోనూ ముందుండే ఆయన 1991లో ఇండియన్ పోలీస్ సర్వీస్‌కు ఎంపికై, దేశ సేవకు అంకితమయ్యారు.

**ఐపిఎస్ శిక్షణ కాలం మొదలు ఎఐజి (క్రీడలు, సంక్షేమం) వరకు** హైదరాబాద్‌లోని నేషనల్ పోలీస్ అకాడమీ శిక్షణ కాలంలోనే ఆయన కఠిన శ్రమ, సాహసస్వభావం సహచర అధికారులందరినీ ఆకట్టుకుంది. శిక్షణ పొందుతున్న సమయంలో ఉమేష్ చంద్ర వేగం నాటి బోధకులను ఆశ్చర్య పరిచేది. వరంగల్‌లో ఏఎస్పీ గా విధులు నిర్వహించిన సమయంలో నక్సలైట్ల ఉనికిని సవాలుగా మారారు. వారికి సింహస్వప్నమే అయ్యారు. పులివెందుల, కడప జిల్లాల్లో ఏఎస్పీ , ఎస్పీగా పనిచేసి ఫ్యాక్షన్ కలహాలను అణచివేసి కడప సింహంగా పేరు గడించారు. ఉమేష్ చంద్ర పేరు చెబితే నేరస్థులకు కంటి మీద కునుకు ఉండేది కాదంటే అతి శయోక్తి కాదు. కరీంనగర్ ఎస్పీగా ఉన్నప్పుడు నక్సలైట్లను ఏరివేసి సమాజంలో శాంతి వాతావరణాన్ని నెలకొల్పారు. చివరగా హైదరాబాదులో ఏఐజీ (క్రీడలు, సంక్షేమం)గా పనిచేశారు. ఎక్కడ పనిచేసినా వినిపించే ఒకే ఒక్క మాట %–% "ఉమేశ్ చంద్ర అంటే ధైర్యానికి ప్రతీక".

**ప్రజల హృదయాల్లో నిలిచిన అధికారి** ఉమేశ్ చంద్ర ప్రజల పట్ల మమకారం కలిగిన అరుదైన పోలీస్ అధికారి. పోలీస్ అంటే భయపడే పాత భావనను చెరిపేసే ప్రయత్నం చేసి సఫలీకృతం అయ్యారు, పోలీస్ అంటే ఒక రక్షణ వలయం అని ప్రజల మనసులో నమ్మకం నాటారు. చట్టం పెద్దల చుట్టం అన్న నానుడికి చరమగీతం పాడుతూ, స్వయంగా పేదవారి ఇళ్లకు వెళ్లి వారి సమస్యలు వినేవారు. ఈ క్రమంలో బాధితులకు అండగా నిలవడం, నేరస్తుల పట్ల అత్యంత కఠినంగా, నిరపరాధులపై పూర్తి సానుభూతితో వ్యవహరించడం ఉమేష్ చంద్ర ప్రత్యేకతలు. ఆయనతో అనుబంధం ఉన్న సాధారణ ప్రజలు, ఎవరికి వారు ఉమేశ్ చంద్రను తమ సొంత మనిషి గా, కుటుంబ సభ్యునిగా గర్వంగా చెప్పుకునే వారు.

**బదిలీ వద్దంటూ బారులు తీరిన ప్రజలు** కడప ఎస్పిగా పనిచేస్తున్న ఉమేష్ చంద్రను ప్రభుత్వం బదిలీ చేసేంది. ఈ బదిలీ వద్దంటూ తమకు ఆయనే ఎస్పిగా కావాలంటూ జనం రోడ్డెక్కారు. కన్నీరు మున్నీరయ్యారు. సగటు ప్రజల మనస్సుకు దగ్గరైన ఓ అధికారికి ప్రజలిచ్చే వీడ్కోలు ఇంతలా ఉంటుందా అని రాష్ట్రం ఆశ్చర్యపోయింది. ప్రతి ఒక్కరూ తమ సొంత కుటుంబ సభ్యునికే వీడ్కోలు పలుకుతున్న చందంగా బాధతప్త హృదయాలతో తల్లడిల్లి పోయారు. చివరి సారిగా కడపను వీడుతూ అయన ప్రయాణిస్తున్న వాహనం వెంబడి పరుగులు తీసారు. అడ్డు పడ్డారు. కాని వారి చేతిలో ఏమీ లేదు. అవి ప్రభుత్వ ఆదేశాలు. చేసేది లేక అయిష్టంగానే చేతులు ఊపారు. అంతిమంగా చప్పట్లు చరిచారు. వాహనంపై పూల జల్లు కురిపించారు. బాణసంచా కాల్చారు. మళ్లి తమ జిల్లాకే తిరిగి రావాలని ఆశీర్వదించారు. కాని ఎవ్వరి ఊహకు అందని రీతిలో ఆయన అచిర కాలంలోనే తిరగిరాని లోకాలకు చేరువయ్యారు.

**మృతి అందరిది స్మృతి కొందరిదే** చరిత్రలో చెరిగిపోని పేరు ఉమేశ్ చంద్ర. మరణం తర్వాత ఆయనను గౌరవిస్తూ ప్రజలు విగ్రహాలు ప్రతిష్టించారు. ఎక్కడైతే చదలవాడ అసువులు బాసారో అదే ఎస్. ఆర్. నగర్ సెంటర్‌లో 2000 సంవత్సరంలో ఆయన విగ్రహం ప్రతిష్ఠించారు. ప్రతి సంవత్సరం ఆయన వర్ధంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ నివాళులు అర్పించడం సంప్రదాయంగా మారింది. ఉమేష్ చంద్ర జీవిత చరిత్ర యువ పోలీస్ అధికారులకు పాఠ్యాంశంగా బోధించబడుతోంది. పోలీస్ శిక్షణా శిబిరాల్లో ఆయన గాథ నిజాయుతీని పురి గొలుపుతుంది. కడప, హైదరాబాద్, తెనాలిలో ఆయన పేరుతో కూడిన రహదారులు, విగ్రహాలు ప్రజలకు స్ఫూర్తి నింపుతున్నాయి. ప్రజాసేవ, కర్తవ్యనిబద్ధతతో కూడిన ఆయన కథ నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. ఉమేశ్ చంద్ర జీవితం ఒక పోలీస్ అధికారి డైరీ కాదు, అది ఒక యుగం. చిన్న వయస్సులోనే ఆయన దివికేగినా ప్రతి తెలుగు వాడి గుండె లోనూ శాశ్వతంగా ఉన్నారు. న్యాయమైన పాలన అంటే కేవలం చట్టం అమలు చేయడమే కాదు, ప్రజల భద్రత కోసం ప్రాణాలనైనా త్యజించే తపన అని నిరూపించారు. ఆయన మరణం ఒక విషాదం, ఆయన స్ఫూర్తి ఒక శాశ్వత దీప్తి. నేటి తరం పోలీస్ అధికారులు, యువత, భావి నాయకులు, ప్రజలందరూ ఆయన జీవితం నుంచి నేర్చుకోవలసిన పాఠం ఇది. నిజాయితీతో నిలిచినవారు మరణించినా, వారి గొప్పతనం శతాబ్దాల పాటు ఆచంద్రార్కం నిలిచే ఉంటుంది. ప్రజాసేవే పరమ ధర్మం.

**రవి కుమార్ బొప్పన**
boppanaravikumar@gmail.com
9491112555
(రచయిత సీనియర్ జర్నలిస్టు, సమాచార విశ్లేషకులు. ఆంధ్రప్రదేశ్ రాజ్‌భవన్‌లో గౌరవ గవర్నర్‌కు ప్రధాన ప్రజా సంబంధాల అధికారిగా, శాసనసభలో గౌరవ స్పీకర్‌కు మీడియా లైజాన్ అధికారిగా వ్యవహరించారు.)

## రిటైర్డ్ ఉపాధ్యాయ దంపతులకు ఘన సత్కారం



**గన్నవరం, సెప్టెంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఉపాధ్యాయ దినోత్సవం మన జీవితంలో ఉన్నత స్థానం గురువుకు ఇస్తామని మనల్ని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో ఒక గురువు కృషి వెలకట్టలేనిదని అటువంటి గొప్ప వ్యక్తులను స్మరించుకుంటూ శుక్రవారం నాడు యం ఈ యఫ్ జిల్లా అధ్యక్షులు దేవరపల్లి విక్టర్ బాబు ఆధ్వర్యం లో రిటైర్డ్ టీచర్ దేవసుందరం దంపతులకు రిటైర్డ్ ఉపాధ్యాయలు ఆల్బర్ట్ రాజు దంపతులను మరియు రిటైర్డ్ యం ఈ ఓ శ్రీమతి మార్గరెటు దంపతులను బుకే ఇచ్చి శాలువతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఎంఈఎఫ్ ట్రెజరర్ ఆర్ బాలస్వామి మరియు గన్నవరం నియోజకవర్గం ఎం ఈ ఎఫ్ ప్రెసిడెంట్ దేవరపల్లి ఏసుబాబు, నియోజకవర్గ సెక్రెటరీ పులపాక ఏసురత్నం, ఆర్టీసీ దుర్గారావు, చక్రవర్తి, యమండా అభినేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణానికి దిశ నిర్దేశం చేసే మార్గదర్శకులు

**. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.లక్ష్మి .**



**మచిలీపట్నం సెప్టెంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం కళాశాలలో 150 మంది విద్యార్థులకు లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో 5 వేలు ఖరీదు గల బహుమతులు అందచేశారు. ప్రిన్సిపాల్ లక్ష్మి మాట్లాడుతు కృష్ణా జిల్లాలో అత్యధిక ప్రవేశలు కాకుండ రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో మా కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరుస్తున్నారు అని అన్నారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి లంకిశెట్టి హరనాథ్ బాబు మాట్లాడుతు జిల్లాలో ఉత్తమ అధ్యాపకులు అవార్డు ను మ్యాథమెటిక్స్ అధ్యాపకులు సుందర లక్ష్మి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు చేతులు మీదుగా అందుకోవడం కళాశాలకు గర్వకారణం అన్నారు. ప్రభుత్వ కళాశాలలకు నేటి ప్రభుత్వం అన్ని సౌకర్యంలు సమ కూర్చడం అభినందనీయం అని అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి కళాశాల సిబ్బంది విద్యార్థులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఆంజనేయ స్వామి గుడి అభివృద్ధికి ఐదు లక్షలు నిధులు మంజూరు

**మంత్రి ఆనంకు ధన్యవాదాలు తెలిపిన...**

## టిడిపి మండల దళిత నాయకుడు సోమవరపు హజరత్తయ్య



**చేజర్ల సెప్టెంబర్ 05 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన చేజర్ల గ్రామపంచాయతీలోని ఎస్.సి కాలనీలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి గుడి అభివృద్ధికి సహకరించాలని టిడిపి పార్టీ మండల దళిత నాయకులు సోమవరపు హజరత్తయ్య ప్రభుత్వం రాగానే రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కోరడంతో ఆయన స్పందించి ఆలయ అభివృద్ధికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. గ్రామంలోని ఆలయ అభివృద్ధికి సహకరించిన రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి మరియు టిడిపి పార్టీ సీనియర్ నాయకులు తాళ్లూరి గిరినాయుడుకి చేజెర్ల ఎస్సీ కాలనీవాసులు ధన్యవాదాలు తెలుపుతూ ఆత్మకూరు సుబ్బరాయుడు తిరుపతయ్య అర్జున్ కుమార్ కాకుమూరు జయరామయ్య బర్రెల దొరబాబు అలాగే కాలనీ పెద్దలు పిల్లలు ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నిలబడి హర్షం వ్యక్తం చేశారు.

## భక్తిశ్రద్ధలతో ఈద్ మిలా దున్నిభి ర్యాలీ

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిస్థానిక పంజా సెంటర్ వద్ద శుక్రవారం మిలాదున్నభి పండుగను పురస్కరించుకొని పంజా సెంటర్ వద్ద నుంచి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ మీదుగా ఈద్ మిలాదున్ నభి ర్యాలి జరిగింది. ఈ ర్యాలీలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులతో కలిసి మాజీ మంత్రి, పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ముస్లిం సోదర సోదరిమనులకు మిలాదున్ నభి శుభాకాంక్షలను తెలియజేసారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి మాట్లాడుతూ ప్రవక్త మహమ్మద్ సల్లేవుల్లాహు వసల్లం జన్మదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదర సోదరీమణులందరు మిలాదున్ నభి పండుగ జరుపుకుంటారన్నారు. ప్రతి ఒక్కరూ ఎదుటివారిపట్ల ప్రేమ, కరుణ కలిగి ఉండాలన్న మహ్మద్ ప్రవక్త బోధనలు మానవాళికి సదా అనుసరణీయమన్నారు. రాష్ట్ర ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్ధించినట్లు తెలిపారు.



## ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువులకు సత్కారం



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 05(వార్తా ప్రభ ప్రతినిధి):** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కొండపల్లి లోని ఆదర్శ విద్యానికేతన్ స్కూలు లో సీనియర్ ఉపాధ్యాయులైన కొండపాటూరి లక్ష్మి, జనాబ్ షేక్ సర్దార్ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా వి సి ఎస్ టి ఏ సెంట్రల్ కమిటీ సభ్యులు మిక్కిలి యెషయాబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ మహమ్మద్ హాబీబుల్లా మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనది అని, ఉపాధ్యాయులను గౌరవించడం అందరి బాధ్యత అన్నారు. టీచర్స్ కు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇటుక బట్టీలో కరెంట్ షాక్ తో కార్మికుడు మృతి

**జి.కొండూరు సెప్టెంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి):**ఇటుక బట్టీల్లో పని చేసేందుకు వచ్చిన వ్యక్తి కరెంట్ షాక్ తగిలి మృతి చెందిన ఘటన వెల్లటూరు గ్రామ శివారులో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. అల్లూరి సీతారామరాజు జిల్లా, జీకే వీధి మండల పరిధిలోని ఈకోడిసింగి గ్రామానికి చెందిన వంతల సన్యాసిరావు(38) మరో ఐదుగురు వ్యక్తులతో కలిసి ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండల పరిధిలోని వెల్లటూరు గ్రామ శివారులో నిర్వహిస్తున్న ఓ ఇటుక బట్టీలో పని చేసేందుకు ఈ నెల ఒకటో తేదీన వచ్చారు. ఇటుక బట్టీలో పనిలో చేరిన ఈ ఆరుగురు కార్మికులు ఈ నెల 4వ తేదీ గురువారం ఇటుక బట్టీలో ఉన్న పాత షెడ్డును తొలగించి మరో చోట నిర్మించే పనులను చేపట్టారు. అయితే సన్యాసిరావు షెడ్డు నుంచి తీసిన ఇనుప రాడ్డుని తరలిస్తున్న క్రమంలో పైన ఉన్న విద్యుత్ వైర్ కు తాకింది. దీంతో విద్యుదాఘాతానికి గురైన సన్యాసిరావు అపస్మారకస్థితిలోకి వెళ్లాడు. తోటి కార్మికులు సన్యాసిరావుని వెంటనే మైలవరం ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సన్యాసిరావు మృతి చెందాడు. సమాచారం అందుకున్న జి.కొండూరు పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. మృతుడి కుటుంబ సభ్యులు పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడుకి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు.



## మమ్మద్ ప్రవక్త శాంతి సందేశం మానవాళికి ఆదర్శం

- ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్
- మిలాద్ ఉన్ నబి సందర్భంగా చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే





**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 06(వార్తా ప్రభ ప్రతినిధి):**మహమ్మద్ ప్రవక్త సూచించిన శాంతి సందేశం సర్వ మానవాళికి ఆదర్శమని అన్నారు మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్. మహమ్మద్ ప్రవక్త జన్మదినం మిలాద్ ఉన్ నబి పండగ సందర్భంగా కొండపల్లి హజరత్ సయ్యద్ షాబుఖారి ఆస్థాన లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆస్థాన పీఠాధిపతి అల్తాఫ్ బాబా ఆధ్వర్యంలో పేద ముస్లిం మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని చీరలు పంపిణీ చేశారు. ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నబి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ శాంతి, మానవాళి అంతా ధర్మం పాటించాలని కోరుకుంటూ నాడు మహమ్మద్ ప్రవక్త సూచించిన శాంతి మార్గంలో ప్రయాణించి అందరూ సోదర భావంతో మెలగాలని తెలిపారు. అన్ని మతాలవారు మతసామరస్యంగా మెలుగుతూ అన్నదమ్ములవలే జీవించడం మన ప్రత్యేకత అని, ఇదే భావాన్ని కొనసాగిస్తూ అందరూ కలిసికట్టుగా ఉండాలని కోరారు. పండుగ సందర్భంగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేసిన అల్తాఫ్ బాబాను అభినందించారు. అజ్మీర్ దర్గా పీఠాధిపతులు సయ్యద్ సుల్తాన్ చిస్టీ బాబా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, ముస్లిం మైనార్టీ నాయకులు ఫారుక్ సుబ్లి పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్, మైనార్టీ నాయకులు షేక్ మహబూబ్, మహ్మద్ అప్సర్, తదితరులు పాల్గొన్నారు.

## అతి కిరాతకంగా భార్యను మెడ పై కోసిన భర్త.

***ఉన్మాదిగ ప్రవర్తించిన భర్త***
***తృటిలో తప్పిన ప్రాణాపాయం.***



**మచిలీపట్నం సెప్టెంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం సర్కిల్ పేటకు చెందిన పద్మ అనే వివాహేతపై తన భర్త చాకుతో దాడికి పాల్పడ్డాడు. ఉన్మాదిలా ప్రవర్తిస్తూ ఎక్కడపడితే అక్కడ చాకు తో అతి క్రూరంగా విచక్షణ రహితంగా పొడిచాడు. సేకరించిన సమాచారం మేరకు పద్మ, రామరాజు అనే భార్యాభర్తలు కుటుంబ కలహాల నేపథ్యంలో ఇరువురి అంగీకారంతో గత నాలుగు నెలల క్రితం విడాకులు తీసుకున్నారు. విడాకులు తీసుకునే సమయానికి వీరికి ఇద్దరు సంతానం కలరు. విడాకులు ఇవ్వటంతో భర్త, భార్యపై కోపం పెంచుకున్నాడు. పగతో రగిలిపోతున్న భర్త శ్రీరామరాజు అదును కోసం చూస్తున్నాడు. శుక్రవారం పద్మ తన ఇంటి వద్ద ఉన్న వినాయకుడి మండపం లో మేనత్తతో కలిసి భోజనం చేసి వచ్చి ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న సమయం లో ద్విచక్ర వాహనం పై వచ్చిన భర్త రామరాజు భార్యను హతమార్చలనే పక్కా పథకంతో ఉన్నాడు. భార్య ఇంటిలో ఉంది అని తెలుసుకుని భర్త పూటుగా మద్యం సేవించి సర్కిల్ పేట లోని భార్య ఇంటికి వెళ్లి విచక్షణ రహితంగా, అతి కిరాతకంగా చాకు తో దాడి చేశాడు. అక్కడే ఉన్న పద్మ ,మేనత్త కేకలు వేయడంతో చుట్టుపక్కన గుడి వద్ద ఉన్న స్థానికులు వచ్చారు. దీనితో భర్త బయపడి పారిపోయాడు. విచక్షణ రహితంగా చాకుతో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన పద్మ తీవ్ర రక్త స్రావం జరగడంతో స్థానికులు, కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు బాధితురాలికి చికిత్స చేసి గాయాలకు కుట్లు వేశారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఇనుకుదురుపేట పోలీసులు.

# సజ్జల, వైసిపి నేతల పిచ్చివాగుడు మాట్లాడటం సిగ్గుచేటు...

● సజ్జల లీడర్ కాదు ? సీనియర్ క్లర్క్...● వచ్చే ఎన్నికల్లో వైసీపీ కనుమరుగు ఖాయం....● టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ జోష్యం..



**అమరావతి సెప్టెంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పాలనపై అసెంబ్లీ వేదిక చర్చకు రావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సవాలు విసిరితే సజ్జల రామకృష్ణారెడ్డి పిచ్చిపిచ్చిగా మాట్లాడటం సిగ్గుచేటని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. అమరావతిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సజ్జల రామకృష్ణా రెడ్డి ఇంకా తాను సకల శాఖా మంత్రి అనే భ్రమలోనే ఉన్నాడనివైసీపీ ప్రభుత్వంలో సకల శాఖా మంత్రిగా వెలగబెట్టి ఆయన చేసిన ఘనకార్యాలు అందరికీ తెలుసునని,వైసీపీలో సైతం యాక్సెప్టెన్స్ లేని వ్యక్తి వచ్చి తమ కూటమి ప్రభుత్వాన్ని ఎలా ప్రశ్నిస్తాడని విమర్శించారు. పులివెందుల జడ్పిటిసి ఎన్నికల్లో డిపాజిట్లు గల్లంతయి ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల్లో ఘోర పరాజయం చెందిన వైసిపి నేతలకు మతిభ్రమించి పిచ్చివాగుడు వాగుతున్నారని ఆయన విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ఒక్క సీటు కూడా వైసిపి కి రాదని ఆయన సవాల్ విసిరారు. సజ్జల నాయకత్వం గురించి వైసీపీలో ఏమనుకుంటున్నారో? ఆయన తెలుసుకోవాలని ఆయన అన్నారు.సజ్జల ఇంకా తాను సుప్రీం లీడర్ అనుకుంటున్నాడని వైసీపీలోనే మద్దతు లేని వ్యక్తి వాళ్ల పార్టీకి గళం ఎలా అవతాడని ఆయన విమర్శించారు. అధికారం ఉన్నప్పుడు బ్లూ మీడియాతో నాయకుడిగా చలామణి అయిన వాడు ఇప్పుడూ అదే తంతు అంటే వాళ్ల పార్టీ వాళ్లే ఒప్పుకోవడం లేదని ఆయన విమర్శించారు. సజ్జల అనేవాడు లీడర్ కాదని ఆఫీసు లో జగన్ చెప్పేది చేసే ఒక సీనియర్ క్లర్కు మాత్రమేనని ఆయన తెలిపారు. సీనియర్ క్లర్కులతో రాజకీయ పార్టీలు నడవదని పార్టీ మొత్తానికి తెలుసు కానీ జగన్ తెలుసుకోలేకపోతున్నాడని ఆయన తెలిపారు.వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలి అని ప్రభుత్వం సవాల్ చేస్తే సజ్జల బటయకు వచ్చి మాట్లాడుతాడని ఆయన విమర్శించారు. కనీసం కార్పొరేటర్ కూడా కాని సజ్జల ఏ అధికారంతో, అర్హతతో వైసీపీ తరుపున మాట్లాడుతాడని ఆయన ఎద్దేవా చేశారు.సజ్జల లాంటి వాళ్ల వల్లనే ఇంత ఘోరంగా ఓడామని స్వయంగా వైసీపీ వాళ్లే అంటున్నారని ముందు ఇంట్లో గొడవలు ఆయన సరిచేసుకోవాలని ఆయన సలహా ఇచ్చారు. సజ్జల ను దూరం పెట్టకపోతే ఈ సారి ఆ 11 కూడా రావు అని వైసీపీలో చర్చ జరుగుతున్న విషయం సజ్జల కు తెలీదా ? లేక జగన్ కు తెలియకుండా జాగ్రత్త పడుతున్నాడా? అని ఆయన ప్రశ్నించారు. వైసీపీ మారలేదు మారదు అనడానికి సజ్జల శల్య సారథ్యమే పెద్ద ఉదాహరణ అని ఆయన విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి కనుమరుగు అవ్వటం ఖాయమని ఆయన జోష్యం చెప్పారు.శకుని ఎలా అయితే కురు వంశాన్ని నిర్వీర్యం చేశాడో సజ్జల అలాగే వైసీపీ ని తన సారథ్యంలో నిర్వీర్యం చేస్తారు.ఈ మాట మేం అనడం లేదని వైసీపీలో ఏ జిల్లా, మండల స్థాయినేతను అడిగినా ఇదే చెపుతారని ఆయన తెలిపారు. సజ్జల ముందు తన బొక్కలు పూడ్చుకుని కార్పొరేటర్ గా నెగ్గి వచ్చి తరువాత తమ ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని పాతర్ల రమేష్ సూచించారు.

# శ్రీసిటీని సందర్శించిన టెలికాం ప్రముఖుడు పద్మశ్రీ హనుమాన్ చౌదరి




**తిరుపతి : సెప్టెంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారతదేశ టెలికాం విప్లవ ప్రముఖుడు, వి ఎస్ ఎన్ ఎల్ మాజీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ఐటీ సలహాదారు, పద్మశ్రీ డాక్టర్ టి.హనుమాన్ చౌదరి శుక్రవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ ఆవిర్భావం, ప్రగతి, ప్రత్యేకతల గురించి వివరించారు.డాక్టర్ చౌదరి సందర్శన తమకు అత్యంత గౌరవప్రదం అని వ్యాఖ్యానించిన డాక్టర్ సన్నారెడ్డి, భారతదేశ టెలికాం విప్లవంలో ఆయన మార్గదర్శక పాత్ర ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. 94 ఏండ్ల వయస్సులోనూ ఎంతో ఉత్సుకత, ఉత్సాహంతో శ్రీసిటీ పర్యటన రావడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఆయన విలువైన సలహాలు, సూచనలు శ్రీసిటీ అభివృద్ధికి, లక్ష్యానికి మరింత ప్రయోజనం చేకూర్చుతుందని చెప్పారు.ప్రపంచశ్రేణి పారిశ్రామిక కేంద్రం ఏర్పాటులో డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి దార్శనికతను డాక్టర్ టిహెచ్ చౌదరి అభినందించారు. శ్రీసిటీ సందర్శన ఒక అద్భుతమైన అనుభూతిగా పేర్కొన్నారు. 31 దేశాలకు చెందిన 240 కి పైగా గ్లోబల్ కంపెనీలు, 65 వేల మందికి ఉపాధి కల్పనతో భారత్ ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న శ్రీసిటీ ప్రగతిని ప్రశంసించారు. శ్రీసిటీ పరిశ్రమల సీఈఓల సమావేశంలో పాల్గొన్న డాక్టర్ చౌదరి, "మేధో సంపత్తి, జగద్గురు భారత్" అనే అంశంపై ప్రసంగం చేశారు. ప్రపంచ నాయకత్వం కోసం భారతదేశ వ్యూహాత్మక చట్రాన్ని ఆయన వివరించారు. భారతదేశాన్ని ప్రపంచ మార్గదర్శిగా మార్చడానికి సాంకేతిక పురోగతిని సాంస్కృతిక సమగ్రతతో సమలేఖనం చేయాల్సిన ఆవశ్యకతను తన ప్రసంగంలో హైలైట్ చేశారు.

# మనల్ని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో ఒక గురువు కృషి వెలకట్టలేనిది...



**జవహర్ నగర్, సెప్టెంబర్ 05:(వార్త ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి జన్మభూమి నగర్ లో కృష్ణవేణి హై స్కూల్ ఉపాధ్యాయుల దినోత్సవ సందర్భంగా బడి పిల్లలతో కార్యక్రమాలు నిర్వహించి సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం సెప్టెంబర్ 5న ప్రతి సంవత్సరం జరుపుకుంటారు. కృష్ణవేణి హై స్కూల్ ప్రిన్సిపల్ చింతల స్వప్న విజయ్ ఆధ్వర్యంలో కరస్పాండెంట్ జాన్ శిరీషరావు, సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్ శేషారావు మాట్లాడుతూ ఈ రోజు సెలవుదినం కాదు. ఉత్సవం జరుపుకొనవలసిన దినం. పాఠశాలలు యధావిధిగా జరిగి, ఉత్సవాలు జరుపుకుంటాయి. ఈ రోజున ఉపాధ్యాయులకు జాతీయ, రాష్ట్రీయ, జిల్లా స్థాయిలలో పురస్కారాలు, గౌరవసత్కారాలు జరుగుతాయిమన జీవితంలో ఉన్నత స్థానం గురువుకు ఇస్తాం. మనల్ని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో ఒక గురువు కృషి వెలకట్టలేనిది. అటువంటి గొప్ప వ్యక్తులను స్మరించుకుంటూ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 5వ తేదీన భారతదేశంలో ఉపాధ్యాయుల దినోత్సవం జరుపుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కృష్ణవేణి హై స్కూల్ ప్రిన్సిపాల్ చింతల స్వప్నవిజయ్, కరస్పాండెంట్ జాన్ శేషారావు రావు, ఉపాధ్యాయురాలు ఉమా, సిహెచ్ మాధవి, గణేష్, ఇండ్ల ప్రీతి, డివన్ షాలోమ్, మరియు కీర్తన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నాన్ మెడికల్ వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం




**తిరుపతి : సెప్టెంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎస్వీ వైద్య కళాశాల, రుయా ఆసుపత్రి మరియు తిరుపతి రోటరీ క్లబ్ వారి సహకారంతో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పాలియేటివ్ కేర్ సంస్థ ద్వారా రుయా హాస్పిటల్ లోని జనరల్ సర్జరీ డిపార్ట్మెంట్లో మూడు రోజుల వాలంటీర్ల శిక్షణ కార్యక్రమం ప్రారంభించబడినది. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా 30 మంది నాన్ మెడికల్ వాలంటీర్లు, దాదాపు, అనారోగ్యంతో పడకలో ఉండి, తమ పని తాము చేసుకోలేని వారికి, తగిన వైద్య సేవ చేసే అద్భుత అవకాశం కలుగుతుంది. కనుక వాలంటీర్లుగా వైద్య సేవ అందించడానికి ఇది ఒక గొప్ప అవకాశం అని ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ శ్రీహరి రావు ఈ సందర్భంగా తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని డాక్టర్ శ్రీహరి రావు, చైర్మన్ ఏపీ మెడికల్ కౌన్సిల్ గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రుయా హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ జె. రాధ, ఎస్వీ మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ప్రశాంత్, మెటర్నిటీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రమీల, మెడికల్ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్ , రుయా హాస్పిటల్ రిటైర్డ్ సూపరింటెండెంట్ డాక్టర్ భారతి మరియు రోటరీ క్లబ్ తిరుపతికి చెందిన రాజేంద్ర శెట్టి, మాగం హేమచంద్ర, సోము రవికుమార్, శ్రీకాంత్ రెడ్డి, కామిశెట్టి నాగేంద్ర, సంకల్ప హాస్పిటల్ సోమేశ్వర్ , రాజేష్ మొదలైన వారు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**



**అనుమసముద్రంపేట సెప్టెంబరు 05 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని ఎమ్మార్సీ భవనంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఎంఈఓ లు ఎం.జ్యోతి డి.సాయి ప్రసాద్ తుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎంఈ వోలు మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు అయిన సెప్టెంబర్ 5న అందరూ ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటారని తెలిపారు.ఈ సందర్భంగా మండలంలో వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులనుఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శ్రీమతి వి రుక్మిణి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోళ్ల హరికృష్ణ,పి వెంకటేశ్వర్లు షేక్.జిలాని బాష చిన్నాబత్తిన శివకుమార్ డి.రఘునందన్ ఎం.రాజేష్ పి.రాము వీ.రజిని కుమారి గోళ్ల.వెంకట రాజా మరియు సిఆర్ఎంటి రఫీ లను మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయుల సమక్షంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానం చేశారు.ఈ సన్మాన కార్యక్రమం కు మండలంలోని ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది వారి బంధుమిత్రులు పాల్గొన్నారు.

# భారత రాష్ట్రపతిచే అవార్డు పొందిన నక్క స్నేహలత యాదవ్ కు అభినందన వెల్లువ





**వరంగల్, సెప్టెంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** హన్మకొండ 57వ డివిజన్, గోకుల్ నగర్ వాస్తవ్యురాలు చిన్నాల శ్రీధర్ యాదవ్ సతీమణి నక్క స్నేహలత యాదవ్ నిరుద్యోగులకి ఉపాధి కల్పించే సంస్థ నేషనల్ అకాడమీ అఫ్ కన్స్ట్రక్షన్స్, కొండాపూర్, హైటెక్ సిటీ సంస్థ నందు సీనియర్ ఇన్స్ట్రక్టర్ గా 2007 నుండి విధులు నిర్వహిస్తూ, ఉద్యోగ రిత్యా ఉమ్మడి వరంగల్ జిల్లాలో, కరీంనగర్ మరియు జగిత్యాల వంటి పట్టణాలలో ఎందరో నిరుద్యోగులకి, సర్టిఫికెట్ కోర్స్ అండ్ ప్లేస్మెంట్ వంటి వృత్తి విద్యా కోర్సులని అందిస్తూ, వారికి ఉత్తమ బోధన చేస్తూ, 2025 సంవత్సరం నేషనల్ టీచర్స్ అవార్డు, మినిస్ట్రీ అఫ్ స్కిల్ డెవలప్మెంట్ %డ%ఎంటర్ప్యానర్షిప్ గవర్నమెంట్అఫ్ ఇండియా ద్వారా తెలంగాణ నుండి వీరి సంస్థ తరుపున అవార్డును సెప్టెంబర్ 5 రోజున న్యూ ఢిల్లీ లో జరిగే అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో మన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా నక్క స్నేహలత యాదవ్ కి అఖిల బారత యాదవ మహాసభ ఉమ్మడి వరంగల్ జిల్లా తరుపున సన్మాన కార్యక్రమం లో నాయకులు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అఖిల భారత యాదవ మహాసభ ఉమ్మడి వరంగల్ జిల్లా సమన్వయకర్త సిద్దిరాజు యాదవ్ నేతృత్వంలో అభినందన కార్యక్రమంలో యాదవ పెద్దలు సాధం రాజయ్య యాదవ్,62డివిజన్ ఖాజీపేట కార్పొరేటర్ జక్కుల రవిందర్ యాదవ్,31 డివిజన్ శాయంపేట కార్పొరేటర్ మామిల్ల రాజు యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్ ,జిల్లా మాహిళా అధ్యక్షురాలు బంక సరళక్క యాదవ్, జాతీయ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డా దాడబోయిన శ్రీకాంత్ యాదవ్, కేయూ బీసీ అధ్యక్షుడు గద్దం కృష్ణ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మారబోయిన సమ్మయ్య యాదవ్, నక్క లింగయ్య యాదవ్, నక్క కమలాకర్ యాదవ్, సోమన్న యాదవ్, బంక చందు యాదవ్, సంసాని వంశీకృష్ణ యాదవ్, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ముక్తోజు సుధాకర్ కు ఉత్తమ ప్రధానోపాధ్యాయ రాష్ట్ర అవార్డు

**అందజేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రివర్యులు**



**మార్కాపురం సెప్టెంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి):** మార్కాపురం డివిజన్ లో మొట్టమొదటిసారిగా 2011 లో ఏర్పాటు చేసినటువంటి బీసీ భవన్ కమిటీ వ్యవస్థాపక సభ్యులు ముక్తోజు సుధాకర్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చే నేడు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరించిన సందర్భంగా వారికి మార్కాపురం బీసీ భవన్ కమిటీ తరఫున పి ఎల్ పి యాదవ్ ,రంగస్వామి గౌడ్ తదితర ముఖ్య నాయకులు ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. అనేక సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ విభిన్నమైనటువంటి శైలితో మార్కాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్సిసి అధికారిగా విద్యార్థులను క్రమశిక్షణతో ముందుకు నడిపినటువంటి సుధాకర్ అందరూ మనలను పొందారు. మార్కాపురం డివిజన్లో ప్రత్యేకమైనటువంటి శైలితో ఉపాధ్యాయునిగా ప్రధానోపాధ్యాయుడిగా విభిన్నమైనటువంటి సేవలు తాను పనిచేస్తున్న ప్రతి స్కూల్లో అందించినటువంటి సుధాకర్ అర్ధవీడు మండలం కాకర్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాను పెద్దారవీడు మండలం కలనూతల గ్రామ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గాను అటుపిమ్మట మార్కాపురం నియోజకవర్గంలోని తర్లపాడు జడ్పీహెచ్ఎస్ నందు ప్రస్తుతం సేవలందిస్తున్నారు. తర్లపాడు ఉన్నత పాఠశాల 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థుల అందరినీ ఏకం చేసి వారి యొక్క ఆర్థిక హార్దిక సహకారంతో 63 లక్షల రూపాయలు చందాలుగా రాగా పూర్వ విద్యార్థుల నుండే ఒక కమిటీని ఏర్పాటు చేసి జాయింట్ అకౌంట్ ను ఏర్పాటు చేసి ఆ పాఠశాల 100 సంవత్సరాల ఫంక్షన్ సందర్భంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిర్మాణాలను చేపించినటువంటి ఘనత ఈరోజు సుధాకర్ను రాష్ట్ర ఉత్తమ ప్రధాన ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేసిందని మార్గపురం డివిజన్లోని సుధాకర్ స్నేహితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.. తనకున్నటువంటి విలక్షణమైనటువంటి ఆలోచనలతో అత్యంత వెనుకబడిన ప్రాంతమైనటువంటి మార్కాపురం డివిజన్లోని అటవీ ప్రాంతం అయినటువంటి కాకర్ల కలనూతల వంటి గ్రామాలలో సేవలు అందించినటువంటి సుధాకర్ ఆయా ప్రాంతాల్లో ఉన్నటువంటి దళిత బడుగు బలహీన వర్గాల పిల్లల యొక్క ఉన్నతి కోసం మార్కాపురంలోని బీసీ సంఘ నాయకులు పి ఎల్ పి యాదవ సహకారంతో దూదేకుల చిన్న మస్తాన్ ద్వారా కలనూతల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రస్సును 40 వేల రూపాయలతో ఇప్పించుకోవడం జరిగింది. అదేవిధంగా తన మిత్రులందరికీ సహకారంతో బీసీ సంఘ సభ్యులు సహకారంతో కలనూతల పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు కటిక నేలపై కూర్చొని విద్యాభ్యాసం చేస్తున్నటువంటి పరిస్థితిని అధిగమించాలన్న ఉద్దేశంతో సుమారు మూడు రూములకు నాడు నేడు కార్యక్రమం రాకముందే బల్లలను ఏర్పాటు చేయడంతో కలనూతల గుండం చర్ల నాగులవరం వంటి చుట్టుపక్కల ప్రాంతాల్లో సుధాకర్ ఎంతో పేరు ప్రఖ్యాతలు సాధించారు. విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందినటువంటి సుధాకర్ బీసీ కులాల అభివృద్ధి కోసం వారికి తన చేతనేనంతలో సహకారాన్ని అందిస్తూ తన వంతుగా అవసరమైన సందర్భంలో పూర్తి సమయాన్ని కేటాయిస్తూ ముందుకు సాగుతున్నారు. మార్కాపురం ప్రాంతం వెనుకబడి ఉన్న పరిస్థితుల్లో ఇక్కడున్నటువంటి విద్యార్థిని విద్యార్థులలో ఉద్యోగం కోసం ఎం ఐ సి ఈ అనేటువంటి మైస్ కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసినటువంటి ప్రముఖులలో సుధాకర్ ఒకడు.. మైస్ లో కోచింగ్ తీసుకున్నటువంటి అనేకమంది అభ్యర్థులకు ఏపీపీఎస్సీ వారి గ్రూప్ తో ఉద్యోగాల్లోనూ డీఎస్సీ లోని టీచర్ ఉద్యోగాల్లోనూ పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల్లోనూ ఎయిర్ఫోర్స్ ఉద్యోగాల్లోనూ స్థానం సంపాదించారంటే దానిని బట్టి సుధాకర్ అతని మిత్రులు చేసినటువంటి నిర్విరామ కృషి ఎంతో ఉందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ కొనియాడారు.. తన పరిధిలో ఉన్నటువంటి ఎటువంటి పని అయినా సరే అవసరార్థులు అడిగిన వెంటనే వారికి ఆ పని చేసి పెట్టడానికి ఉన్నటువంటి అన్ని మార్గాలను వెతికి నలుగురిని మెప్పించి ఎవరిని ఇబ్బంది పెట్టకుండా సహకారం అందించడం సుధాకర్ స్పెషాలిటీ అని పి ఎల్ పి యాదవ తెలిపారు. అనేకమంది అగ్రవర్ణ పేదల యువకులు సుధాకర్ను ఒక రోల్ మోడల్ గా చూస్తారని మరియు పేద వర్గాల వారు సుధాకర్ ద్వారా లబ్ధి పొంది కోచింగ్ సెంటర్లకు డబ్బులు కట్టకపోయినా అవకాశం ఇవ్వడంతో కష్టపడి వారందరూ కూడా ఉద్యోగాలు సాధించారని ఇటువంటి విభిన్నమైనటువంటి లక్షణాలు ఉన్నటువంటి సుధాకర్ తప్పకుండా జాతీయ ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకోవాల్సినటువంటి స్థాయి కలిగినవాడని యాదవ్ తెలియజేశారు. ఈరోజు సుధాకర్ చేసినటువంటి అనేక సేవా కార్యక్రమాలు గుర్తింపుగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు సుధాకర్ కు ప్రశంసా పత్రాన్ని ఇచ్చి అభినందించడం ఎంతో ఆనందించదగ్గ విషయమని కూడా ఆయన తెలియజేశారు. మార్కాపురం వంటి వెనకబడ్డ ప్రాంతంలో సుధాకర్ వంటి వారు బహు అరుదుగా ఉన్నారని చెప్పి ఆయన కొనియాడారు

## జవహర్ నగర్ లో పలు వినాయక మండపాలను సందర్శించిన

# మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి





**జవహర్ నగర్, సెప్టెంబర్ 05:(వార్తా ప్రభ)**మేడ్చల్ నియోజకవర్గం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బృందావనం కాలనీలో మాజీ మేయర్ కావ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాని సందర్శించి గణపతికీ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అక్కడే ఏర్పాటు చేసిన అన్నప్రసాదం వితరణ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.అనంతరం పలు డివిజన్ లలో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలని సందర్శించి స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించి గణపతులను దర్శనం చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్, మరియు మాజీ కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగనవాడి టీచర్లకు ఘనంగా సన్మానం



**పెనుగంచిప్రోలు, సెప్టెంబర్ 5( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు గ్రామంలో శుక్రవారం జరిగిన అంగనవాడిఎన్టీఆర్ జిల్లా చిల్లకల్లు ప్రాజెక్టు పెనుగంచిప్రోలు గ్రామంలో అంగన్వాడి సెంటర్ 6. 12 నందు టీచర్స్ డే సెలబ్రేషన్స్ పిల్లలు తల్లులు జరిపించడం జరిగింది. అలానే హెల్పర్స్ ఇద్దరు కూడా టీచర్స్ ఇద్దరికీ ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమానికి ఆ.ఏరియాలోని తల్లులు గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు హెల్పర్స్ చేసిన ఇద్దరు అంగన్వాడి టీచర్స్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు పిల్లలు వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నాగారం పలు కాలనీల లోనివినాయకుని మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్న...

# నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి,



**కీసర, నాగారం, సెప్టెంబర్ 05:(వార్తా ప్రభ)**నాగారం మున్సిపల్ పరిధిలో పలు కాలనీలలో వినాయకుని మండపాలను సందర్శించిన నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి, గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, మరియు కాలనీ వాసులు, గణపతి మండపాల నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణపతి నవరాత్రుల ఉత్సవ మహోత్సవ పూజలు



**విస్సన్నపేట సెప్టెంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండలంలోని పుట్రెల గ్రామంలో రావిచెట్టు సెంటర్ లో శ్రీ లక్ష్మీ గణపతి కమిటీ ఆధ్వర్యంలో విజ్ఞాన రాజా ది రాజైన గణపతి స్వామి నవరాత్రు ఉత్సవాలలో భాగంగా లోక కళ్యాణార్థం కుంకుమార్చన, దీపాలంకరణ నిత్య పూజ కైంకర్యాలు తీర్థప్రసాద కార్యక్రమంలు నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తీర్థప్రసాదాలు అందుకున్నారు.

# క్లియర్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహా అన్నదానం

**ములుగు, సెప్టెంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ములుగు కేంద్రంలోని రామాలయంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రుల చివరి రోజు పురస్కరించుకొని శుక్రవారం రామాలయ కమిటీ సహకారంతో, క్లియర్ హ్యాండ్స్ ఎన్జీవో ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు

## రోగులకు సీఎంఆర్ఎఫ్ కొండంత అండ : యార్లగడ్డ



**గన్నవరం,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** పేద రోగుల కు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తుందని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు భరోసా ఇచ్చారు. ఉంగుటూరు మండలం పెద్దవుటపల్లి గ్రామానికి చెందిన పామర్తి శ్రీనివాసరావుకు రూ. 2.50 లక్షలు, ఇదే మండలం పొట్టిపాడు గ్రామానికి చెందిన నిమ్మకూరు శ్రీలక్ష్మికి రూ. 2.50 లక్షలు, బాపులపాడు మండలం రేమల్లె గ్రామానికి చెందిన చల్లగుళ్ల లక్ష్మీ పెరుమాళ్లకు రూ. 2 లక్షలు, గన్నవరం మండలం సూరంపల్లి గ్రామానికి చెందిన గోడెం సాంబశివరావుకు రూ. 2 లక్షలు చొప్పున ఎమ్మెల్యే యార్లగడ్డ సిఫార్సు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కులు మంజూరయ్యాయి. గురువారం రాత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మంజూరైన చెక్కులను రోగుల కుటుంబ సభ్యులకు యార్లగడ్డ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరావు మాట్లాడుతూ పేద రోగులు ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## "బాలి"యాత్రను జాతీయ పండుగగా ప్రకటించండి



**గుడివాడ,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ కళింగ కార్పొరేషన్ చైర్మన్ రొనంకి కృష్ణం నాయుడు, ప్రభుత్వ బీసీశాఖ అధికారులు జాయింట్ మేనేజర్ ఉమాదేవీల ఆధ్వర్యంలో కార్పొరేషన్ డైరెక్టతో కలిసి బీసీ భవన్, గొల్లపూడి నందు బోర్డు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో 12 ప్రధాన అంశాలతో కూడిన అజెండా ను ప్రభుత్వం దృష్టిలో పెట్టడం జరిగింది. అందులో భాగంగా ఉత్తరాంధ్ర, శ్రీకాకుళం జిల్లా, శ్రీముఖలింగం గ్రామంలో గత పూర్వికుల నుండి నేటి వరకు ఆచారంగా కార్తీక పౌర్ణమిలో వస్తున్న బాలియాత్రను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పరంగా ఘనంగా నిర్వహించవలసిందిగా కోరడం జరిగింది. కార్పొరేషన్ డైరెక్టర్లు, సూచనలు, మేరకు వారి ప్రాంతాలకు సంబంధించిన అంశాలను, పరిగణలోకి తీసుకొని మరియి కార్పొరేషన్ ప్రత్యేక, నిధులు, వసతులు సమకుర్చీ, సమాజకవర్గాని ఆర్థికంగా బలోపేతం చేయవలడిందిగా కోరడం జరిగింది. ఈకార్యక్రమంలో కార్పొరేషన్ సభ్యులు మజ్జాడ నాగరాజు, బార్ల చిన్నబాబు, అట్టాడ రవిబాబ్జి, దుర్యోదన, సనపల వరప్రసాద్ రావు, మామిడి దుర్గా రావు, నాంబాడి సీతా రామాఆంజనేయలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మా నాన్న నడిచిన చోటు..



జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లాంటి గౌరవాలు ఒక ఉపాధ్యాయుని జీవితంలో గొప్ప మైలురాళ్లు. అయితే నాకు అందిన గౌరవం అంతకంటే మిన్నగా, మరింత హృద్యంగా అనిపించింది. నా స్వగ్రామం మందపాడులో, "జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి" అనే వాక్యాన్ని సాక్షాత్కారం చేస్తూ, వినాయక స్వామి గుడి ఆవరణలో అకస్మాత్తుగా రేపటి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సత్కారం నాకు అప్రతిహతమైన ఆనందాన్ని ఇచ్చింది. గుడివాడ మహిళా వాకర్స్, విజయదుర్గ భక్త సమాజం, కోలాట నృత్య సమితి ల సంయుక్త ఆధ్వర్యంలో ఆ కార్యక్రమం జరిగిన తీరు నా మనసును హత్తుకుంది. వాకర్స్ ఇంటర్నేషనల్ డిప్యూటీ గవర్నర్ శ్రీమతి జెవివి కుమారి, వాకర్స్ మహిళా కార్యవర్గ సభ్యులు, కోలాట నృత్య బృందాలు కలిసి చేసిన ఈ సత్కారం ఊహించనిది. బంధుమిత్రులు, నా ఊరి ప్రజలు అందరూ చేరి, సాక్షాత్తు సన్నిహితుల మధ్యే ఈ వేడుక జరిగి ఉండటంతో అది మరింత విశేషంగా నిలిచింది. ఈ క్షణం నా జీవితంలో మరచిపోలేని ఒక మధురస్మృతి. నా విద్యార్జనలో, బోధనలో, సామాజిక సేవలో నేను చేసిన కృషికి ఇంతటి ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా అందరూ నాపై చూపిన స్నేహం, ప్రేమ, గౌరవం నాకు అపారమైన బాధ్యతను గుర్తుచేసింది. ముఖ్యంగా నేను ఇలా చదువుకోవడానికి మూల కారణం డెల్టా షుగర్స్ (హనుమాన్ జంక్షన్)పార్టనర్, మా మందపాడు ముద్దు బిడ్డ, నన్ను రోజు తను ఫ్యాక్టరీ కారులో వెళుతూ నన్ను మా నాన్నతో పోట్లాడి బలవంతాన మాంటీస్సోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చేర్పించి, తానే ఫీజు కడతానని బెదిరించి నన్ను తన వెంట తీసుకు వెళ్ళిన దేవుడిచ్చిన తాతయ్య కీ.శే. గొరిపర్తి గోపురాజు స్మృతిని జ్ఞాపకం చేసుకునే అవకాశం కలగడమే ఈ సంతోషానికి కారణం. ఈ సత్కారం వెనుక ఉన్న ప్రతీ వ్యక్తికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఈ ఆనందం నాకు ప్రేరణగా మారి, భవిష్యత్తులో మరింత సేవచేయాలనే తపనను నాలో కలిగించింది. నిజంగా, ఇది నాకు లభించిన గొప్ప బహుమానం. నాతో పాటు మా ఊరికి చెందిన సీనియర్ రిటైర్డ్ టీచర్ గారిని కూడా సత్కరించారు. అలాగే మా మిత్రుడు, 41 సార్లు రక్తదానం చేసిన శాయన కృష్ణార్జున ముందుకొచ్చి... ఈ మొత్తం కార్యక్రమం, కోలాటం, నిర్వహించిన ఈరోజే మచిలీపట్నంలో ఎల్ఐసి సూపర్ స్టార్ అవార్డు అందుకున్న శ్రీమతి జొన్నలగడ్డ వివి.కుమారి గారిని కూడా దుశ్శాలువాతో సత్కరించారు. తమ్ముడు అమ్మన్న బాబు రేపు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరిస్తున్న విషయం చెప్పగానే ఊరంతా హర్షధ్వానాలు చేసింది.

**–డాక్టర్ ఎమ్మెస్వీ సత్యనారాయణ బాబు (కపర్ది), గుడివాడ,కృష్ణా జిల్లా**

## శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలను వైభవోపేతంగా నిర్వహిస్తాం - ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### -శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థాన ధర్మకర్తల కమిటీ ప్రమాణస్వీకారం.. నూతన కమిటీ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే రాము..





**గుడివాడ,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** స్థానిక గౌరీ శంకరపురం లోని శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థాన ధర్మకర్తల కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం గురువారం సాయంత్రం ఘనంగా జరిగింది. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాము ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కమిటీ చైర్మన్గా నేరుసు సుభాష్ చంద్రబోస్, సభ్యులుగా అనుమంతపల్లి మల్లి, పాలిశెట్టి శ్రీను, పావులూరి శ్రీ కుసుమ, యర్రంశెట్టి విజయలక్ష్మి, భరతుల వరలక్ష్మి, నల్లి భవాని, కోడూరు నాగేశ్వరరావు, ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే రాము మరియు కూటమి నాయకులు సత్కరించారు. ఈ సందర్భంగా దేవస్థానంలో జరగనున్న శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్స వాల ఆహ్వాన పత్రికలను కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే రాము ఆవిష్కరించారు. గుడివాడ పట్టణంలోని దేవాలయాల్లో రాబోవు శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ రవికుమార్, రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు గోకవరపు సునీల్, జగన్మోహన్రావు, లింగం ప్రసాద్, కొలుసు రాజా, మజ్జి శ్రీనివాసరావు, బ్రహ్మయ్య, కొడాలి రామరాజు, పొట్లూరు కృష్ణారావు, లోయ శివాజీ, సాంబయ్య, రామదేని వేణు, నేరసు చింతయ్య, పోలసీ ఉమా, నేరసి కాశి, వీరభద్ర రావు, మాదాల సురేష్, అంగడాల సతీష్, కంచనపల్లి సుబ్రహ్మణ్యం, కంచర్ల సుధాకర్, వసంతవాడ దుర్గారావు, ఆదినారాయణ, అల్లాడ శ్రీను, సాయన రాజేష్, గుడివాడ జోన్స్, యార్లగడ్డ సుధారాణి, అంగడాల శ్రీను,గొర్ల శ్రీలక్ష్మి, గోవాడ శివ, లోయ విజయ్, వేమూరు త్రినాథ్, మసిముక్కు వేణు, పంచకర్ల మహేష్, నిమ్మగడ్డ సత్యసాయి, వీర్ల శివ, అంగడాల శివ, తోట శివ, వర్రె నాగరాజు, సీతయ్య, శిరీష, తులసిరాని, మల్లికా బేగం, రమాదేవి, కనకదుర్గ, కళ్యాణి, సౌమ్య, పద్మ, శిరీష, ఆంజనేయులు, లోయ వాసు, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే రాము

- ఘనంగా ఘంటసాల సత్రం ధర్మకర్తల కమిటీ ప్రమాణ స్వీకారం..
- నూతన కమిటీ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. కూటమినేతలు..





**గుడివాడ,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గ పరిధి లోని దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ప్రజల్లో ఆధ్యాత్మిక చింతనలు పెంపొందించేలా దేవాలయాల్లో కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక మెయిన్ రోడ్డులోని శ్రీ ఘంటసాల నాగభూషణ వైశ్య అన్నదాన సత్రం కమిటీ ప్రమాణ స్వీకారం శుక్రవారం ఉదయం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఘంటసాల సత్రం కమిటీ చైర్మన్ గా ఘంటసాల అరవింద్ మరియు కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎమ్మెల్యే రాము, మరియు కూటమి నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. దేవాలయాల ధర్మకర్తల కమిటీ సభ్యులుగా బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరు దేవస్థానాల వైభవాన్ని మరింత పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రాబోవు దసరా శరన్నవరాత్రుల మహోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. ఘంటసాల నాగభూషణం సత్రం ధర్మకర్తల కమిటీ సభ్యులుగా నీలం విజయలక్ష్మి, పెరుమాళ్ళ మేఘన సాయి, దేసు వెంకట సురేష్ కుమార్, తెన్నేటి వెంకట పానేశ్వరరావు, నండూరి వెంకట వరలక్ష్మి, పువ్వుల సునీత, గొంగడి నాగమణి, వంగలపాటి మాధవి లు ఎమ్మెల్యే రాము సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టిన వారిలో ఉన్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ వి. సుధాకర్, ఈఓ కందుల వేణు గోపాలరావు, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, కూటమి పార్టీల నాయకులు గుత్తికొండ రాజాబాబు, తాతినేని శ్రీనివాసరావు, రామినేని వెంకటకృష్ణ, దింట్యాల రాంబాబు, జగన్మోహన్రావు, గోకవరపు సునీల్, కొత్త మురళీ, నెర్సు సుభాష్ చంద్రబోస్, నెర్సు చింతయ్య, రమేష్ చౌదరి, కటారి రామ్ కుమార్, కంచర్ల సుధాకర్, నిమ్మగడ్డ సత్యసాయి, పంచకర్ల మహేష్, కొలుసు రాజా, ఇమాన్యులు, లింగం చిట్టిబాబు, బసవయ్య, కుటుంబరావు, గొర్ల శ్రీలక్ష్మి, తులసి రాణి, దివ్య చౌదరి, వీరభద్రరావు, అల్లాడ శ్రీను, గుదే రమణ, గడ్డం ప్రకాష్ దాస్, ఏసుపాదం, కాగిత నరేంద్ర, గుత్తా చంటి, రోహిణి కుమార్, మల్లికా బేగం, మాదాల సునీత, మెరుగు మోజేష్, దుర్గ, సౌమ్య, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ హైస్కూలు నందు ఘనంగా 43వ గురు పూజోత్సవము



**గుడివాడ,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక సిద్ధార్థ హైస్కూలు నందు ఘనంగా గురుపూజోత్సవము జరిగింది. సంస్థ ప్రిన్సిపాల్ చోడవరపు విజయకుమార్ గురు పూజోత్సవ విశిష్టత గురించి వారి బాధ్యత మారుతున్న సమాజ మార్పులకు అనుగుణంగా భావి భారత పౌరులను తీర్చిదిద్దాలని, ఉపాధ్యాయులకు గుర్తింపు తీసుకువచ్చిన సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయ వృత్తికి న్యాయం చేయాలని కోరుతూ ఉత్తమ ఉపాధ్యాయులు చోడవరపు కుసుకుమార్, దిండిభట్ల సత్యనారాయణమూర్తి, కుమారి పులపల రూపతిలను ఘనంగా సన్మానించారు. సంస్థ డైరెక్టరు చోడవరపు సుజాత సంస్థలోని ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్ అతిథిగా పాల్గొన్నారు.

## వాసవి జాగృతి క్లబ్ గుడివాడకు ఎల్వి ప్రసాద్ అవార్డు





**గుడివాడ,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** గురువారం సాయంత్రం తాడిగడప ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్ట్యూట్ లో జరిగిన అంతర్జాతీయ నేత్రదాన పక్షోత్సవాల కార్యక్రమంలో డా॥ సమరం చేతుల మీదుగా అభినందన జ్ఞాపిక మరియు గుడివాడ జాగృతి క్లబ్ వారు ఈ సంవత్సరంలో రెండు జతలు ఐ కార్నియాల్ సేకరించినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు శేగు వెంకట ప్రసాద్ వారి శ్రీమతి శేగు బబిత మరియు నేత్రదాన ప్రోత్సాహకులు గాదే మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

**నేత్రదాన ప్రోత్సాహకులు గాదెకు అభినందన జ్ఞాపిక.. :** ఎల్.వి. ప్రసాద్ ఐ ఇనిస్ట్యూట్ తాడిగడప గురువారం సాయంత్రం జరిగిన అంతర్జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు కార్యక్రమంలో షుమారు 300 జతలు సేకరించిన గాదే మోహన్ బాబుకి అభినందన జ్ఞాపకం మరియు సర్టిఫికెట్ ఎన్పిసిబి జాయింట్ డైరెక్టర్ డా॥ సునీల్ కుమార్ నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్కు చెందిన పలువురు ప్రముఖులు ముఖ్యంగా ఆర్యవైశ్య సంఘం నేతలు మోహన్బాబుకు అభినందనలు తెలియజేసారు.

## మానవతా సేవాసంస్థ గుడివాడ వారి చే టీచర్స్ డే వేడుకలు





**గుడివాడ,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** టీచర్స్ డే సందర్భంగా గుడివాడ మానవతా ఆఫీస్ లో యెనిగళ్ళ జ్యోతి టీచర్ ను, పొట్లూరి రమాదేవి టీచర్ లను సత్కరించారు. సన్మానగ్రహీతలని శాలువా, మెమెంటో, పుష్పగుచ్చాలతో సత్కరించారు. వారిద్దరు గుడివాడ మానవతాశాఖ అధ్యక్షులైన దండమూడి సీతారామస్వామి, ఉమ్మడి క్రిష్ణాజిల్లా పర్యావరణ పరిరక్షణ కమిటీ చైర్మన్ దండమూడి జయలక్ష్మి దంపతులను శాలువా, పూలబొకేలతో సత్కరించారు. లయన్స్ క్లబ్ మెంబర్లు, జె.సి మెంబర్సు కూడా మానవతా ఆఫీస్ కు వచ్చి ఈ దంపతులను శాలువా, పూలదండలతో సత్కరించారు. కార్యదర్శి నందమూరి పద్మజ సన్మాన గ్రహీతల బయోడేటా లను వివరించారు. సన్మాన గ్రహీతలు, దండమూడి దంపతులు, ఉమ్మడి క్రృష్ణా జిల్లా సమన్వయకమిటీ చైర్మన్ పొట్లూరి వీరశేషగిరిరావు, గుడివాడ మానవతాశాఖ చైర్మన్ పిన్నమనేని వేణుగోపాలరావు, టీచర్ భాస్కరరావు, గుడివాడ ప్రముఖులు యార్లగడ్డ సుధారాణి లు ఈరోజు ప్రాముఖ్యతను గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాధ, శైలజ, హైమవతి, సునీత, అర్జునరావు, చింతలూరి సత్యనారాయణ, నాగేశ్వరశర్మ, కోశాధికారి రాధాకృష్ణ, కార్యవర్గసభ్యులు సామి రామమోహనరావు, నరసింహారావు, రవి, రాంబాబు దంపతులు, ఇతర మానవతాసభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**గుడివాడ మహిళా వాకర్స్ వారి అధ్వర్యంలో.. :** టీచర్స్ డే సందర్భంగా ది గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ వారు ఆర్సిఎం స్కూల్ సిస్టర్ లను సత్కరిస్తున్న దృశ్యం.. ఈ సందర్భంగా అధ్యక్షురాలు యమ్. దీవెన మాట్లాడుతూ.. మన జీవితంలో తల్లిదండ్రుల తర్వాత ముఖ్యమైన స్థానం ఉపాధ్యాయులదేన్నారు. వారు మనకు చదువుతో పాటు మంచి విలువలు కూడా నేర్పిస్తారని తెలిపారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు లేకపోతే జ్ఞానం అనే వెలుగు మన జీవితాల్లో చేరేది కాదనీ వారు చూపే మార్గమే మన విజయానికి పునాది అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ వి. ప్రతిమ, ట్రజరర్ యమ్ కృష్ణ కుమారి, జిల్లా గవర్నర్ సనక సుబ్బారావు, చిన్నం గంగాధర్, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గురువుల మాట... విద్యార్థుల భవితకు బాట...





**కృత్తివెన్ను,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** గురువుల విశిష్టతను తెలియజేస్తూ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా గురువులను సన్మానించిన బంటుమిల్లి ఎలక్ట్రానిక్ మీడియా మరియు ప్రింట్ మీడియా ప్రతినిధులు బంటుమిల్లి లో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కొమ్మారెడ్డిపాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డికిషోర్ దంపతులను, సెయింట్ జాన్స్ విద్యాసంస్థల డైరెక్టర్ సాబుజాన్ ను శాలువాలతో సత్కరించి, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి వారి ఆశీర్వాదాలు పొందిన పాత్రికేయులు జి . రామాంజనేయులు(నాని) నరసింహస్వామి. ముత్యాల రవి. దూసనపూడి రాంప్రసాద్. కే కృష్ణమూర్తి. బి రమేష్.పాల్గొన్నారు

## శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల లో ఘనంగా గురు పూజోత్సవం



**అమలాపురం,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** అమలాపురం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో గురు పూజోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ,విద్యార్థులు, అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. అధ్యాపకులు విద్యార్థులు శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపల్ కె.మనోహర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్న నాటి నుండి చదువుతో పాటు సామాజిక విలువలతో అంచలంచెలుగా పైకి ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కె.వి.ఆర్ నరసింహారావు వైస్ చైర్మన్ కరాటం ప్రవీణ్, ఎండి కె.శ్రావణ్ దిలీప్,చూడే జాన్ పాల్,యాలంగి వరప్రసాద్ ,మల్లిపూడి విజయలక్ష్మి, కె. హేమా విజిత, బి.శ్రీనివాస్ దివ్య,భవాని, వెంకట్,వాణి,వెంకటేష్, సీత సౌందర్య,రోజా,సత్తిరాజు పాల్గొన్నారు.

## ప్రతిభ హై స్కూల్లో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సౌమ్య



**నందిగామ,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** స్థానిక ప్రతిభ హైస్కూల్లో రక్తదాన శిబిరాన్ని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే సౌమ్య శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానం, యువత రక్తదానంలో ముందుండాలని, రక్తదానం చేయడం వల్ల మరో ఒక్కరికి జీవితాన్ని ఇచ్చిన వారవుతామని అన్నారు అనంతరం ప్రతిభ హై స్కూల్ యాజమాన్యం షేర్ అలీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే మీలాద్‌బి ఉన్‌బి నబి మొహమ్మద్(స. ఆ )ప్రవక్త జన్మించిన రోజున పురస్కరించుకొని 4వ సారి కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. మీరు ఇచ్చే రక్తం వేరే ఒకరి జీవితం ..ఒకరికి రక్త దానం బి మరొకరి ప్రాణం దానం అవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రక్త దాతలు,కూటమి నేతలు, స్కూల్ యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

# పండుగ పేరుతో వైసీపీ నాయకులతో షూబ్లి చెట్టా పట్టాలు

● ఫారూఖ్ షూబ్లీ పై మండి పడ్డ మైనార్టీ నాయకులు ● స్థానిక దేశం పార్టీ నాయకులకు సమాచారం ఇవ్వని షూబ్లి



**నందిగామ,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** ముస్లిం సోదరులు పవిత్ర మహమ్మద్ ప్రవక్త(స. అ) జన్మదిన వేడుకలను జస్నే –ఈద్– మీలాద్ ఉన్ –నభి పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టీడీపీ మైనార్టీ నాయకులు ఇమామ్ జానీ మాట్లాడుతూ ముస్లిం సోదరులు సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఇమామ్ జానీ తన కార్యాలయం నుండి మీడియాతో మాట్లాడుతూ పండుగ సందర్భంగా పెద్ద మసీదు ముతవల్లి ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో పాల్గొన్న ఫారూక్ షూబ్లీ పై విరుచుకుపడ్డారు. షూబ్లి తెలుగుదేశం నాయకుడు చెప్పుకుంటూ నందిగామ వచ్చి రకరకాలుగా మతసామరస్యాల గురించి మాట్లాడారని నందిగామలో మతసామరస్యానికి వచ్చిన ఇబ్బంది ఏమీ లేదని దాని గురించి ఎటువంటి కామెంట్ చేయాల్సిన అవసరం లేదన్నారు. సదరు కార్యక్రమానికి మీరు వ్యక్తిగతంగా వచ్చారా..? పార్టీ తరపున వచ్చారా..? అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ నుండి వచ్చినట్లయితే ప్రభుత్వ విప్,స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్యకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రోటోకాల్ పాటించాల్సిన బాధ్యత ఉంది. మీరు బాధ్యతల్ని మరిచి ప్రవర్తించారని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను అని ఇమాం జాని పేర్కొన్నారు.మీరు వచ్చినా మాకు ఎటువంటి ఇబ్బంది లేదు కానీ తెలుగుదేశం పార్టీకి ఓటు వేయొద్దని ఇంటింటికి తిరిగి ప్రచారం చేసిన వ్యక్తుల దగ్గరికి మీరు వెళ్లారని అది మీరు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. నందిగామ రాజకీయాల గురించి మీకు తెలియకపోతే తెలుసుకో మిస్టర్ షూబ్లీ అని ఇమామ్ జానీ మండిపడ్డారు.మిలాథ్ ఉన్ నభి కార్యక్రమంపై మీద మీకు అంత అభిమానం ఉండట్లయితే మీ విజయవాడలో మీ లబ్బీపేట లో చేసుకోండి. మీరు నందిగామ వచ్చేముందు తెలుగుదేశం పార్టీ కి చెందిన వ్యక్తిగా వచ్చినట్లయితే మా ప్రోటోకాల్ ని పాటించాల్సిందే. మీరు వ్యక్తిగతంగా వస్తే మా పార్టీ నాయకుల పేర్లు వాడారు ఎందుకని తీవ్రంగా విమర్శించారు. ఇకనుండి వచ్చేటప్పుడు నందిగామ పరిస్థితులు స్థితిగతులు తెలుసుకోవాల్సిన బాధ్యత నీపై ఉందని గుర్తు చేశారు. ఈ విషయంపై హై కమాండ్ తెలియజేస్తామని, వ్యక్తిగతంగా వస్తే వ్యక్తిగతంగా ఉండాలని అనవసరమైన విషయాలు మాట్లాడి వెళ్తే పార్టీ నిర్ణయాలు వేరే విధంగా ఉంటాయని హెచ్చరించారు. గత అసెంబ్లీ ఎన్నికలలో తగిరాల సౌమ్య నాయకత్వానికి నియోజవర్గంలోని ముస్లిం సోదరులు నీరాజనాలు పలికారని ఈ సందర్భంగా ఇమాం జాని గుర్తు చేశారు. అదేవిధంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గా తంగిరాల సౌమ్య ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో నియోజకవర్గంలోని ముస్లిం సామాజిక వర్గ అభివృద్ధికై కృషి చేస్తున్న విషయం మరువరానిది అన్నారు.ఈ కార్యక్రమంలో అసీం భాష, ఇమామ్, రబ్బాని, తదితరులు పాల్గొన్నారు.

# వీరవల్లి వాణి స్కూల్ ఘనంగా టీచర్స్ డే వేడుకులు

**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా బాపులపాడు మండలం వీరవల్లి వాణి విద్యానికేతన్ స్కూల్ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ కరస్పాండెంట్ నందిగం రవికుమార్ రమాసులోచన ముఖ్య అతిధులు గా హాజరయ్యారు. పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రతిరోజు పాఠ్యాంశాలు బోధించే ఉపాధ్యాయులు అందరిని ఘనంగా పుష్పగుచ్ఛాలతో సత్కారించి పాదాభివందనం చేశారు. అనంతరం వాణి యాజమాన్యం సీనియర్ అధ్యాపకులైన ప్రేమ కుమారి, టి ఎల్ ఎన్ జ్యోతి , వినాయక రాజు , దుర్గా మాధురి దుశ్శాలువలతో ఘనంగా సత్కారించి చిరస్మరణీయ జ్ఞాపికలను అందజేశారు. అనంతరం వాణి విద్యాసంస్థల అధినేత నందిగం రవికుమార్ మాట్లాడుతూ బంగారాన్ని కొలిమిలో కాల్చితే అందమైన బంగారు అభరాణాలు తయారైనట్లు విద్యార్థిని పాఠ్యాంశాల్లో మగ్నం చేసి జ్ఞాన జ్యోతిని వెలిగించేది ఉపాధ్యాయుడు అని కొనియాడారు. మనల్ని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయలను గౌరవించుకోవడం అందరి బాధ్యత అని రవికుమార్ పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు చూపరులను కట్టిపడేశాయి.



# ఐతవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా మద్దుకూరి



**నందిగామ,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** మండలం పరిధిలోని ఐతవరం గ్రామం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పాలకవర్గ చైర్మన్‌గా మద్దుకూరి రామారావు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య,మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు, మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. వారు మద్దుకూరి రామారావుని అభినందిస్తూ, సహకార సంఘం ద్వారా గ్రామ రైతుల సంక్షేమం కోసం కృషి చేయాలని సూచించారు.లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి నేతలు, స్థానికులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే టీచర్స్ అయినవేళ..



**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పెనుగంచిప్రోలు మండలంలోని అనిగండ్లపాడు గ్రామం లో శ్రీ చైతన్య హై స్కూల్లో టీచర్స్ డే సెలబ్రేషన్ ఘనంగా ఏర్పాటు చేశారు. ముందుగా విద్యార్థులందరూ ఎంతో ఉత్సాహంతో వారికి కేటాయించిన తరగతులను బోధించారు. విద్యాధికారిగా ఒకరు తరగతి గదులను, విద్యార్థుల ప్రతిభను పరిశీలించి తగు సూచనలు చేశారు. అంతేకాక విద్యార్థిని విద్యార్థులు తమ అనుభవాన్ని పంచుకొని, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో బిడియం స్వభావికంగా వస్తుందని, ఇలాంటి కార్యక్రమాలను పిల్లలు పోషించడం ద్వారా వాళ్ళ బిడియం పోయి ధైర్యవంతులుగా ఉండడానికి అవకాశం ఏర్పడుతుందని తెలుపుతూ విద్యార్థుల్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ నగేష్, నరేష్, ఉపాధ్యాయులు కళ్యాణరావు, బాబురావు, లక్ష్మణరావు, గోపి, స్వప్న, సుగంధ కుమారి రాధిక, బిందు, మంగ తదితరులు పాల్గొన్నారు...

# దసరా ఉత్సవాలకు జీఎంకే చారిటబుల్ ట్రస్టు మొదటి విరాళం



**హైదరాబాద్,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** గత 25 సంవత్సరాలనుండి రంగారెడ్డి నగర్ సంఘ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా నవరాత్రులు అమ్మవారి సేవకు మొదటి విరాళం గుత్తుల మీరాకుమార్ సతీమణి గుత్తుల దుర్గలక్ష్మి చేతులమీదుగా ఇవ్వటం ఆనవాయితిగా వస్తుంది. ఈ సంవత్సరం కూడా దసరా ఉత్సవాల ప్రారంభ సందర్భంగా దుర్గలక్ష్మి రూ. 12,116, అలాగే అమ్మవారి గాజుల అలంకరణ కోసం రూ.15,000లు సంఘ సభ్యులకు అందజేశారు.జీఎంకే చారిటబుల్ ట్రస్టు చైర్మన్ గుత్తుల మీరా కుమార్ రూ.51,116లు అందజేశారు. మొత్తం గుత్తుల మీరా కుమార్ కుటుంబ సభ్యుల నుండి నవరాత్రులు ఉత్సవాలకు రూ.78,232లు ఇవ్వడం చాలా సంతోషదాయకమని వారికి ఆ దుర్గమ్మ ఆశీస్సులు ఎప్పటికి ఉండాలని వారి వ్యాపారం, ఆరోగ్యం దినదినాభివృద్ధి జరగాలని రంగారెడ్డి నగర్ శెట్టిబలిజ సంక్షేమ సంఘం సభ్యులు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు.

# ఇద్దరు నాయి బ్రాహ్మణుల మధ్య వ్యక్తి గత సంభాషణ మాత్రమే కళ్యాణ కట్ట సంఘ అధ్యక్షులు కొలిపాక బ్రాహ్మం



**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద శుక్రవారం నాయి బ్రాహ్మణులు ఇద్దరు ఏలూరి పెద్ద నాగబాబు, కొలిపాక వేదుకొండలు అనే వ్యక్తుల మధ్య వ్యక్తి గతగా జరిగినటువంటి సంభాషణను కొంతమంది వ్యక్తులు ఘర్షణ అని ప్రస్తావించడం జరిగిందని అలాంటిదేమీ లేదనీ,ఆది ఇద్దరి మధ్య వాళ్ళ ఇంటి వద్ద సమస్య కారణంగా తోపు లాట జరిగింది.ఈ విషయంలో నాయి బ్రాహ్మణ కళ్యాణకట్ట సంఘ అధ్యక్షులు కొలిపాక బ్రహ్మం మరియు సంఘం వారు ఇద్దరినీ మందలించడం జరిగింది.ఇద్దరిపై ఆలయ ఈవో, ఏఈఓ సూచన మేరకు క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం కూడా జరిగింది. ఎలాంటి అపోహలకు తావివ్వొద్దని నాయకులు పేర్కొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**విస్సన్నపేట,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో భాగంగా డాక్టర్ అంకం దుర్గా సుందరి ఏపీ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల గంపలగూడెం కిలారి మహేష్ సింగరేణి ఉద్యోగి దంపతులకు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ ఎన్.టి వెంకటేశ్వరరావు, రెడ్డిగూడెం సీనియర్ ఉపాధ్యాయులు ప్రసాద్, విసన్నపేట జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎం రంగా శోభారాణి లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



**ఎన్టీఆర్ జిల్లా, జి కొండూరు మండల కేంద్రంలో మన గ్రోమోర్ సెంటర్ వద్ద యూరియా కోసం పరిగాపులు పడుతున్న వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు.**
**–జి.కొండూరు,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :**

# జష్నే ఈద్ మీలాదున్ నబి ప్రార్థనలలో పాల్గొన్న ఎమ్మెల్యే సౌమ్య



**నందిగామ,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** శుక్రవారం స్థానిక ఆరో వార్డు పరిధిలోని జండా చెట్టు వద్ద జగత్ ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం వారి జయంతిని పురస్కరించుకొని జష్నే బి ఈద్ బి మీలాదున్నబి పండుగను వక్ఫ్ బోర్డ్ స్టేట్ లీగల్ కౌన్సిల్, సీనియర్ న్యాయవాది షేక్ కరిముల్లా ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఈ పండుగ వేడుకలలో పాల్గొని జండా చెట్టు వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం ఎంఏఎన్సి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లంగర్ ఖానా (అన్నప్రసాద వితరణ)ను సౌమ్య ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్పర్సన్ మండల కృష్ణకుమారి పట్టణ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ఏచూరి రాము కాసర్ల లక్ష్మీనారాయణ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఇమామ్ జానీ, ఆరవ వార్డ్ ఇంచార్జి షేక్ ఇమాం, రబ్బాని, మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు షేక్ మస్తాన్ (పితాన్),హనీఫ్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హజ్రత్ వారి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించడానికి ప్రేరణ కలిగించే వారే నిజమైన గురువులు : డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి



**తిరుపతి,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** స్థానిక కరకంబాడి రోడ్డు లో ఉన్న శ్రీ వేంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల లో టీచర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా. ఎన్. సుధాకర రెడ్డి అధ్యక్షత వహించారు. విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయుల పట్ల తమ గౌరవాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు.ప్రిన్సిపాల్ డా. ఎన్. సుధాకర రెడ్డి మాట్లాడుతూ, గొప్ప తత్వవేత్త, దేశానికి గౌరవనీయమైన ఉపాధ్యాయుడు మరియు భారత దేశ రెండవ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జన్మదినం సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటారు అని తెలియచేస్తూ విద్యార్థులకు కేవలం పాఠ్యపుస్తకాల జ్ఞానం కాకుండా, జీవన విలువలు, నైతికతలు, క్రమశిక్షణను నేర్పిస్తూ స్ఫూర్తిదాయకంగా ఉంటూ విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించడానికి ప్రేరణ కలిగించే వారే నిజమైన గురువులని తెలిపారు. డీన్ ఆకడమిక్స్ డా. ఈశ్వర్ రెడ్డి ,డీన్ ఎలెక్ట్రికల్ సైన్సెస్ డా. ఎస్. ఏం. ఏ. కె. ఆజాద్ , డీన్ స్టూడెంట్ అఫ్ఫైర్స్ కమిటీ డా. వి. మధురిమ లు, వైస్ ప్రిన్సిపల్ డా. తారకేశ్వర్ అప్పాల పాల్గొని తోటి అధ్యాపకులకు అభినందనలను తెలియచేశారు.ఈ కార్యక్రమం లో వివిధ విభాగాధిపతులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీకాకుళేశ్వర స్వామి వారి పవిత్రోత్సవాలు..





**ఘంటసాల/అవనిగడ్డ,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** సెప్టెంబర్ 5(వార్తాప్రభ ప్రతినిధి) కృష్ణా జిల్లా ఘంటసాల మండలం శ్రీకాకుళంలో వేంచేసియున్న శ్రీ కాకుళేశ్వర స్వామి వారి పవిత్రోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. శ్రీ విశ్వావసు నామ సంవత్సర భాద్రపద శుద్ధ ఏకాదశి బుధవారం శ్రీకాకుళేశ్వర స్వామివారి పవిత్రోత్సవములు వైభవంగా ప్రారంభమై శనివారం వరకు కొనసాగనున్నాయి. ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం 7:00 గంటలకు అగమశాస్త్రోక్తంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, ఆగ్నారాధన,అష్టోత్తర శత కలశ ఆరాధన, అష్టోత్తర శత కలశ స్నపన అలంకరణ, విశేష హెూమములు, పవిత్ర ఆరోహణ కార్యక్రమములు నిర్వహించారు. ఈ పవిత్రోత్సవములు డిప్యూటీ కమిషనర్ & ఎగ్జిక్యూటివ్ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాద రావు ఆదేశాల మేరకు, ఆలయ అధికారి తోట చెన్నకేశవ పర్యవేక్షణలో, అగ్నిహోత్రం భాస్కరాచార్యులు , శ్రీమాన్ ముత్తేవి వెంకట సత్యనారాయణాచార్యులు సారధ్యంలో శాస్త్రోక్తంగా విజయవంతంగా కొనసాగుతున్నవి. భక్తుల ఆధ్యాత్మిక శ్రేయస్సు, లోకకల్యాణం, సకల జన సుఖశాంతుల కొరకు జరుగుతున్న ఈ పవిత్రోత్సవములలో భక్తులు విరివిగా పాల్గొని, శ్రీకాకుళేశ్వర స్వామి వారి దర్శనం చేసుకొని తీర్థప్రసాదములు స్వీకరించి తరించవలసిందిగా దేవస్థాన అర్చకులు కోరారు.

# గురువులే సమాజ ప్రగతికి నిర్దేశకులు : డాక్టర్ దుట్టా రామచంద్రరావు





**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** సమాజ ప్రగతికి గురువులే మార్గ నిర్దేశకులని దశ దిశ మార్చేది వారేనని బాపులపాడు మండల విద్యా శాఖాధికారి రామ్ బాలా సింగ్ అన్నారు. శుక్రవారం ఉదయం హనుమాన్ జంక్షన్ లోని విశ్వకవి హైస్కూల్ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం కరస్పాండెంట్ కొమ్మినేని ముఖర్జీ, ప్రిన్సిపాల్ కొమ్మినేని అనిత ఆధ్వర్యంలో విశ్వకవి సిల్వర్ జూబ్లీ , గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ డాక్టర్ దుట్టా రామచంద్రరావు మాట్లాడుతూ గురు శిష్య సాంప్రదాయం మానవజాతికి శ్రీరామరక్ష గా నిలుసుందన్నారు. సమాజానికి విద్యార్థులను అందించిన ఉపాధ్యాయులు అభినందనీయులని అన్నారు. బాధ్యతతో కూడిన ఉపాధ్యాయ వృత్తి తల్లిదండ్రుల తరువాత స్థానం ఉపాధ్యాయులదేనని గన్నవరం నియోజకవర్గ జన సేన పార్టీ సమన్వయ కర్త చలమలశెట్టి రమేష్ బాబు అన్నారు. జాతికి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని గురువు లేని జీవితం ఊహించలేనిదని వారి ప్రభావం సమాజంపై అనునిత్యం కనిపిస్తుందని స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ అన్నారు. భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ని ప్రతిఏటా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం సంతోషదాయకమని టి డి పి తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి అన్నారు.ఈ కార్యక్రమంలో అన్నపూర్ణా ఎజెన్స్ స్ అధినేత నూలు నరసింహారావు, మాజీ ఎం పి టి సి ప్రత్తిపాటి ప్రమిలారాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు కంభంపాటి సరస బుద్ధ ప్రసాద్, కంభంపాటి శాంతి ప్రియ, ఘంటా ఇందిరా దేవి, అట్లూరి విజయలక్ష్మిని ఘనంగా సన్మానించారు. సిల్వర్ జూబ్లీ ని పురస్కరించుకొని గత 25 సంవత్సరాలుగా విశ్వకవి లో పనిచేసిన , పనిచేస్తున్న 80 మందిని సన్మానించి నూతన వస్త్రాలు బహూకరించి జ్ఞాపికలను అందజేశారు. ఆహుతులను జ్ఞాపికలను అందజేశారు.

# గణనాధుడు అశీస్సులతో ప్రజలకు సకల శుభాలు కలగాలి : వీరవల్లి ఎస్ ఐ శ్రీనివాసరావు





**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా బాపులపాడు మండలం వీరవల్లి హైస్కూల్ ముఖద్వారం వద్ద కమీటి కుర్రోళ్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడు ఉరేగింపు నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, డీజేలు కుర్రకారు డాన్సులు నడుమ గణేష్ ఊరేగింపు వైభవోపతంగా జరిగింది.. ఈ కార్యక్రమాన్ని వీరవల్లి ఎస్ ఐ శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా విచ్చేసి కొబ్బరికాయి కొట్టి ఉరేగింపు ప్రారంభించారు..ఎస్ ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ కుల,మత పార్టీలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా వినాయక చవితి మహెూత్సవ వేడుకలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. వినాయకుడు అశీస్సులతో ప్రజలందరికి సకాలు శుభాలు కలిగి అనందంగా జీవించాలని అకాంక్షించారు, ఈ కార్యక్రమంలో ఉత్సవ కమీటి నిర్వాహకులు & ఉపసర్పంచ్ లంక అజయ్ కుమార్ ,మండాది రవీంద్ర, లింగమనేని శ్రీనివాసరావు చిన్ని, నళీని కాంత్ , లంక రత్న కిషోర్, రాజా, సాయి అనంద్ పలువురు కమీటి కుర్రోళ్లు పాల్గొన్నారు...

# శ్రీ తిరుపతమ్మ ఆలయం లో.....ఆదివారం ఉ.11 నుండి సోమవారం ఉ 8 గంటల వరకు కావాటు బంధనం



**పెనుగంచిప్రోలు, సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** చంద్ర గ్రహణం సందర్భ ంగా పెనుగంచిప్రోలు లో ని శ్రీ గోపయ్య స్వామి సమేత శ్రీ తిరుప తమ్మ ఆలయం ఆదివారం ఉదయం 11 గంటల నుండి కావాటు బంధనం చేసి దర్శనం నిలిపి వేయనున్నట్లు ఆలయ కార్యనిర్వాహది.కారి మరియు డిప్యూటీ కమిషనర్ కిశోర్ కుమార్ తెలిపారు.తిరిగి సోమవారం ఉదయం 8 గంటలకు భక్తులకు అమ్మ వారి దర్శనం కొనసాగుతుందని ఇది భక్తులు గమనించగలరని కిశోర్ కుమార్ తెలిపారు.

# అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం



**పెనుగంచిప్రోలు, సెప్టెంబరు 5 (వార్తాప్రభ) :** మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు టౌన్ సెంటర్ లో మొదటిసరిగా అంబేద్కర్ యాత్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం కార్యక్రమం జరిగింది. గురువారం రాత్రి నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు బి. గోపాలరావు, ఎన్. కిరణ్, ముక్కు అంజి, కె. గోపి, జాల. గోపి, డి రాహుల్, డి. బాబీ, ఎన్,రాజేష్, డి. రాము,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188